నవతెలంగాణ
1
వరంగల్-ములుగు
సోమవారం ఆగస్టు 26, 2024
www.navatelangana.com

ప్రతిబింబాన్ని చూస్తూ మురిసిన పిచ్చుకలు

నవతెలంగాణ-రాయపర్తి

జనవాసాల మధ్యన సంఘజీవిగా బుడిబుడి గెంతులతో కిచకిచలాడుతూ పలకరించే గిజిగాడు ఏమైపోయాడు..! పురిళ్ల,పాడిపంటలతో విరసిల్లిన కాలంలో పిచ్చుకలు మనిషితో మనుగడ సాగించేవి.. తెల్లవారు జామున మొదలు పక్షులు గూటికి చేరేవరకు పిచ్చుకలు సందడి చేస్తూనే ఉండేవి.. అలాంటివి వర్తమాన కాలంలో రేడియేషన్ కారణంగా కనుమరుగవుతున్నాయి. అంతరించిపోతున్న పక్షుల జాబితాలో చేరిపోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆదివారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని రోడ్డు ప్రక్కన పెట్టి వెళ్లాడు. దాంతో జంట పిచ్చుకలు ద్విచక్ర వాహనం అద్దంలో తమ ప్రతిబింబాన్ని చూసుకుంటూ ముక్కుతో టకటకమని పొడుస్తూ రివ్వు రివ్వు మంటూ ఒకదాని ఒకటి అలుముకుంటూ పులకరించిపోయాయి ఈ దశ్యాన్ని చూసిన చూపరులు మంత్రముగ్ధులయ్యారు.



రేడియో శ్రోతలకు ఘన సన్మానం

నవతెలంగాణ-వరంగల్

ఈ ఆధునిక కాలంలో రేడియో విని ఆనందించే శ్రోతలు ఉండటం అభినందనీయమని మదర్ ఫౌండేషన్ అధ్యక్షులు మోటె చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ లో మదర్ ఫౌండేషన్ కార్యాలయంలో ఆదివారం మదర్ థెరిసా జయంతి సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదర్ ఫౌండేషన్ అధ్యక్షులు మోటె చిరంజీవి హాజరై ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 15 ఏండ్ల నుండి వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి అనేక అవార్డులు ఇస్తూ ప్రోత్సహిస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ మదర్ ఫౌండేషన్‌కు దక్కుతుందన్నారు. వివిధ ప్రాంతాల నుంచి,వివిధ జిల్లాల నుంచి కూడా శ్రోతలు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. మదర్ ఫౌండేషన్ సంగీత,సాహిత్య సామాజిక, స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు, డాక్టర్లకు, లాయర్లకు, సినీ కళాకారులకు, వివిధ స్వచ్ఛంద సంస్థల సేవా ప్రతినిధులకు అనేక అవార్డులు ఇస్తూ ప్రోత్సహిస్తుందని అన్నారు.గత 40 ఏండ్ల నుండి ఇప్పటికీ కూడా రేడియో వార్తా ప్రసారాలు వింటూ ఆయా కార్యక్రమాలకు వారి అభిప్రా యాలను ఉత్తరాల ద్వారా తెలుపుతూ వారి స్వభిమానాన్ని చాటుతున్నటువంటి రేడియో శ్రోతలు ఉన్నారంటే రేడియో ప్రసారమవుతున్న వివిధ కార్యక్రమాలకు ఇప్పటికీ ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని అన్నారు. కొన్ని ఏండ్ల కిందటే ఒక అసోసియేషన్‌గా ఏర్పడడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథి అలయన్స్ క్లబ్ సౌత్ ఇండియా మల్టిపుల్ జాయింట్ సెక్రెటరీ, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ కుసుమ లింగమూర్తి మాట్లాడుతూ మదర్ ఫౌండే షన్ సేవలు అద్భుతమని అన్నారు. ఆకాశవాణి పై మక్కువతో ఒక శ్రోత తన చేతి పైన ఆకాశవాణి పచ్చబొట్టు వేసుకోవడం కూడా గర్వించదగ్గ విషయమని అన్నారు. వీరిని గుర్తించి సన్మానించిన మదర్ ఫౌండేషన్ అధ్యక్షులు మోటె చిరంజీవిని అభినందించారు. కార్యక్రమంలో మదర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తులసి, రేడియో శ్రోతల సంఘం అధ్యక్షులు గోనె రవి, ప్రధాన కార్యదర్శి అమ రేందర్, శ్రోతలు దాసి రామచంద్రం,గట్ల వెంకటేష్, గంగు మహేందర్ తో పాటు తదితరులు పాల్గొ న్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ కాశిబుగ్గ

ఉర్సు శ్రీ వెంకటేశ్వర పాఠశాలలో 2000-2001 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనంలో ఆదివారం కలుసుకున్నారు. ఆనాడు పాఠశాలలో చదువుకున్న సమయంలో తమకున్న తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఎవరెవరు ఏం చేస్తున్నారో ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్కరుగా తమ అనుభవాలను సాటి పూర్వ విద్యార్థుల సమక్షంలో పంచుకున్నారు. 23సంవత్సరాల తరువాత పూర్వ స్నేహితులను కలుసుకోవడం మరిచి పోలేని జ్ఞాపకం అని ప్రతి సంవత్సరం కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి పాదాభివందనం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, దావూద్, ప్రభాకర్‌రెడ్డి, విద్యాసాగర్, సదానందం, శ్రీనివాస్, భిక్షపతి, పూర్వ విద్యార్థులు వనం అనిల్, దుగ్గిశెట్టి సంతోష్, చీర భరత్ కుమార్, వెల్దండి శ్రీధర్, కుండే మురళి, కమటం వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.



రాయపర్తి గురుకులంలో స్పాట్ అడ్మిషన్స్

నవతెలంగాణ-రాయపర్తి

మండల కేంద్రం శివారులోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం 2024-2025 విద్య సంవత్సరానికి గాను ఈనెల 28వ తేదీన స్పాట్ అడ్మిషన్స్ కై దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కె లీల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల రాయపర్తి నందు విద్యార్థులు వ్యక్తిగతంగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపీసీలో 8 సీట్లు, బైపీసీలో 5 సీట్లు, ఎంఎల్టిలో 3 సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. అడ్మిషన్ పొందదలచిన విద్యార్థినిలు తగిన ఒరిజినల్ సర్టిఫికెట్లతో రావాలని స్పష్టం చేశారు.

ఘనంగా స్వాగతం పార్టీ వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ ఆర్‌డీఎఫ్ వనిత అచ్యుతపాయి జూనియర్ కళాశాలలో ఆదివారం అంగరంగ వైభవంగా స్వాగతం పార్టీ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ ఆడేపు జనార్ధన్ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో పోటీపడి చదవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. సమావేశం అనంతరం సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజు, ఏట సత్యనారాయణ, అధ్యాపకులు రాంబాబు, మహేశ్వర్, జయశంకర్, సైదులు, గుంశావళి, శ్రీనివాస్, హైమావతి, ప్రశాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



కట్ర్యాలలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-పర్వతగిరి

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బాలవికాస ఏరియా కో ఆర్డినేటర్ పిట్టల రాణి సూచించారు. వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామంలో ఆదివారం బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో లక్ష్మి నరసింహ ఆసుపత్రి వారి సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సీజనల్ వ్యాధులు ప్రభలకుండా వైద్యుల సలహా మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ శిబిరంలో 150మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యురాలు నిఖత్, ఆసుపత్రి పిఆర్వో సుభాష్,పాషా, సిస్టర్స్ ప్రసన్న, కష్ణవేణి, బాలవికాస ప్రతినిధులు ఫాతిమా,స్వాతి, అనురాధ, చందన, తదితరులు పాల్గొన్నారు.



మణికంఠ కాలనీలో పోచమ్మ బోనాలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని మణికంఠ కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో భక్తిశ్రద్ధలతో బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మణికంఠ కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంచ శ్రీనివాస్ అభివద్ధి కమిటీ అధ్యక్షుడు పోతుల చంద్రశేఖర్ వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి

నవతెలంగాణ-పర్వతగిరి



విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి హెచ్చరించారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని బాలికల వసతి గహాలను జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గహంలో విద్యార్థులకు అందుతున్న సేవలపై ఆమె ఆరా తీశారు. మరుగుదొడ్లు, తరగతి గదుల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్ వారికి పెట్టే భోజనంలో రాజీ పడే అవసరం లేదని చెప్పారు. మెనూ ఆధారంగా ప్రతిరోజు పుష్టికరమైన వంటలు పిల్లలకు వండి పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. గిరిజన, ఎస్సీ వెనుకబడిన తరగతుల వసతి గహాల్లో కలెక్టర్ తనిఖీ చేసే సమయంలో వార్డెన్లు లేకపోవడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. అనంతరం విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎవరిని ఉపేక్షించేది లేదని సత్య శారద వారిని హెచ్చరించారు.

దోమల నియంత్రణ విధుల్లో అలసత్వం

విష జ్వరాల బారిన పడుతున్న ప్రజల ఆందోళన
నిర్లక్ష్య ధోరణిలో అధికారుల పనితీరు..
నాసిరకం రసాయనాలు వాడుతున్నట్లు ఆరోపణలు
విజంభిస్తున్న దోమల స్వైర విహారం

నవతెలంగాణ వరంగల్

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దోమలు విజంభించడంతో అనేకమంది దోమ కాటుకు గురై విష జ్వరాల బారిన పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్ పరిధిలో 66డివిజన్లలో దోమలను నియంత్రించేందుకు హనుమకొండలో రెండు పెద్ద ఆటోలు, వరంగల్‌లో రెండు పెద్ద ఆటోలు ఏర్పాటు చేశారు. పేరుకు మాత్రమే పెద్ద ఆటోలను ఏర్పాటు చేశారు. కానీ అందులో ఒకటి మరమ్మతులు గురైంది పక్కన పడి ఉంది. అయినప్పటికీ ఆ పెద్ద ఆటో పనిలో ఉన్నట్లుగా ఆటోకు ప్రతిరోజు 70లీటర్ల డీజిల్ వాడుతున్నట్లు సమాచారం. ఒక్కొక్క డివిజన్ ప్రతి 15రోజులకు ఒక సారి దోమల నియంత్రణ కోసం పెద్ద ఆటోలతో పొగను స్ప్రే చేయాలి. కానీ నెల రోజులైనా ఒక డివిజన్లో ఆటో పవన్ స్ప్రే చేయడం లేదని పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు.ప్రతి రెండు డివిజన్లకు ఒక ఆటో వెళ్లి పొగను స్ప్రే చేస్తున్నట్లు అధిరానేలే లెక్కల్లో చూపుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో వెళ్లి దోమల నియంత్రణ కోసం ఇలాంటి చర్యలు చేపడతలేరని, తద్వారా దోమల సంతతి ఎక్కువై చాలా మంది అనారోగ్య బారిన పడుతున్నారని నగర ప్రజలు ఆరోపిస్తున్నారు. పొగ స్ప్రే చేయకపోగా పైగా రోజుకు 50లీటర్ల డీజిల్‌ను పక్కదారి పట్టిస్తున్నారని పలువురు బహిరంగంగా ఆరోపణలు చేస్తుండటం గమనార్హం.

దోమల నియంత్రణలో నాసిరకం రసాయనాలు

దోమల నియంత్రణలో ఉదయం నుండి సాయంత్రం వరకు టీమోఫాస్ నాసిరకం వాడడం వల్ల మురికి కాలువలో దోమల నియంత్రణ కోసం స్ప్రే చేస్తే దోమలు నియంత్రించడం చాలా మటుకు జరగటం లేదని, లెక్కల్లో మాత్రం నాణ్యత మైన టిమోఫస్ రసాయనాలను వాడుతున్నట్లు లెక్కలు చూపుతున్నారని అందువల్ల బల్దియా ఆదాయానికి భారీగా గండిపడుతుందని ఆయా కాలనీ ప్రజలు చర్చించుకుంటున్నారు.



విధుల్లో అలసత్వం వహిస్తున్న మలేరియా విభాగం డ్రైవర్లు

మున్సిపల్ కార్పొరేషన్‌లో మలేరియా విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న కొంతమంది మలేరియా విభాగం డ్రైవర్లు విధులు పగలు విధులకు డుమ్మాకొడుతూ తమ వ్యక్తిగత పనులపైన ప్రత్యేక దష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. కొంతమంది డ్రైవర్లు ప్రైవేట్ ఫైనాన్స్ నడుపుతూ మలేరియా విభాగంలో విధులు నిర్వర్తించడంలో నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నారని ఆరోపణలు లేక పోలేదు. ఇది ఇలా ఉంటే మలేరియా విభాగంలో 60మంది ఔట్సోర్సింగ్ సిబ్బంది 90మంది దినసరి కూలీలు (జనరల్ ఔట్సోర్సింగ్) విధులు నిర్వర్తిస్తున్నారు. అందులో కొంతమంది మాత్రం అధికారుల ఇండ్లలో విధులు నిర్వర్తించడం వల్ల దోమల నియంత్రణ చర్యలు చేపట్టడంలో సిబ్బంది చాలా వరకు అందుబాటులో లేకపోవడం, ఉన్న వాళ్లపై పని ఒత్తిడి పెరుగుతుందని వాపోతున్నారు. ఏది ఏమైనాప్పటికీ మలేరియా విభాగంలో విధులను వర్తిస్తున్న కార్మికులను దోమల నియంత్రణ కోసం సక్రమంగా విధులు నిర్వహించేలా చూడాల్సిన బాధ్యత ఉన్నత అధికారులపై ఉన్నప్పటికీ అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు కమిషనర్ మేయర్ ప్రత్యేక దష్టి కేంద్రీకరించి దోమల నియంత్రణ చర్యలు జరిగేటట్లు చూ డాలని పలువురు చర్చించుకుంటున్నారు.

కలకత్తా ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలి

ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్నమాల

నవతెలంగాణ కాశిబుగ్గ

కలకత్తాలోని మెడికల్ కళాశాలలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన సామూహిక అత్యాచారం, హత్య చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల డిమాండ్ చేశారు. ఆదివారం ఖిలా వరంగల్ అంబేద్కర్ కూడలిలో జూనియర్ డాక్టర్ పై అఘాయిత్యానికి పాల్పడిన నిందితులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు రాగూర్ భవాని ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమానికి హాజరైన ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా రక్షణే తమ ధ్యేయంగా చెప్పుకుంటూ అధికారం చెలాయిస్తున్నాయన్నారు. ఒక ప్రక్క ప్రధాని నరేంద్ర మోడీ భేటీ బచావో భేటీ పడావో అంటూ నినాదాలు చేస్తుంటే మరో ప్రక్క భేటీలను భక్షిస్తున్నారన్నారు. భారతదేశంలో మహిళలు అభద్రత భావం లోకి నెట్టి వేయబడుతున్నారన్నారు. 2005లోనే మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం చేసినప్పటికీ ఆచట్టం ఉన్నవారికి చుట్టంగా మారిందన్నారు. కలకత్తా ఘటన జరిగి 20రోజులు గడుస్తున్న పాలకులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సుప్రీంకోర్టు జోక్యంతో సిట్టింగ్ జడ్జితో న్యాయ విచరణ చేస్తుంటే అనేక విషయాలు విలువలోకి వస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దోషులందరిని అరెస్టు చేసి, జీవిత కారాగారా శిక్షను విధించాలన్నారు. లేనియెడల ఇలాంటి ఘటనలే పునరావృతం అవుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు అనిత, ఎండి నహీద్, మానస, రమ, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.



వీరభద్రియులు అన్ని రంగాల్లో రాణించాలి

ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

నవతెలంగాణ-కాశిబుగ్గ

వీరభద్రియ కులస్తులు అన్ని రంగాలలో రాణించాలని, అందుకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు ఉంటాయని వరంగల్ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నారు. ఆదివారం కాశీబుగ్గ తిలక్‌రోడ్డులో ఏర్పాటు చేసిన వీరభద్ర కుల సంఘం నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ప్రారంభించారు. అనంతరం కెవీఎస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ సారయ్య మాట్లాడుతూ తెలంగాణలో సంచార జాతులు విద్య, ఉపాధి రంగాల్లో ఇప్పుడిప్పుడే ఎదుగుతున్నారన్నారు. వీరభద్రియ కమ్యూనిటీహాల్ నిర్మాణానికి స్థలం ఉన్నట్లయితే కావాలిసిన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్సీ సారయ్య నగదు బహుమతులు అందించారు. అనంతరం పలువురు వీరభద్రియ కుల సంఘం నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎంబీసీ కార్పొరేషన్ స్థాపించి రూ. వెయ్యి కోట్లు సంచార జాతర అభివద్ధి కోసం ఖర్చు చేస్తామని ప్రకటించి రూ. 250కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సంచార జాతుల పట్ల, సంచార జాతుల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఫీజు రియంబర్స్మెంట్, ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతులు కల్పిస్తూ ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, వీరభద్రియ కుల సంఘం జాతీయ అధ్యక్షుడు కర్నె ఉపేంద్ర, సంఘం వ్యవస్థాపకులు చెవ్వ ఎల్లయ్య, కర్నే వీరభద్రయ్య, మిట్టపల్లి లక్ష్మణ్, మిట్టపల్లి సాంబయ్య, మిర్యాల స్వామి, చెవ్వ రామస్వామి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహంకాళి భూపతి, కర్నె సురేందర్ కోశాధికారి కడారి యాదగిరి సలహాదారు కర్నే శివ కుమార్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పొవ్వాల బిక్షపతి వరంగల్ పట్టణ అధ్యక్షుడు మిట్టపల్లి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.



సర్వాయి పాపన్న స్ఫూర్తితో రాజ్యాధికారం

నవతెలంగాణ-నర్సంపేట

సర్వాయి పాపన్న బహుజన రాజ్యాధికారం కోసం పోరాడాలని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి గౌడ్ అన్నారు. మోకు దెబ్బ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని పాకాల జంక్షన్ లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి వేడుకలు విగ్రహ కమిటీ అధ్యక్షుడు సోల్తి సారయ్యగౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ల అధ్యక్షతన నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ జనాభాలో తక్కువ శాతం ఉన్న ఆదిపత్యవర్ణాలు రాజ్యాధికారం ఏలుతున్నారని అన్నారు. కులగణన చేపట్టకుండా కొన్ని శక్తులు అడ్డుకుంటున్నాయని దీంతో రాజ్యాధికారంలో బహుజనులు అధికారం కోల్పోతున్నారని వాపోయారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేస్తుందని, గౌడ కులస్తులకు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా నేడు దశలవారీగా నెరవేరుస్తున్నారని తెలిపారు . గౌడలకు త్వరలో కీలక ప్రాతినిధ్యం కల్పించబోతుందన్నారు. మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రటరీ జనరల్ రాగుల సిద్ధిరాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ రావు, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల ఐక్యతతోనే అన్ని హక్కులను సాధించుకోవచ్చని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో బహుజనులు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం మోకుదెబ్బ గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గౌడ కులస్తుల కోసం ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాటమయ్య రక్షణ కవ చాల పేరుతో సేఫ్టీ మోకులను పంపిణీ చేస్తున్నదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవల ప్రకటించిన నామి నేటెడ్ పదవుల్లో గౌడ కులస్తులకు మొదటి ప్రాధా న్యత ఇస్తున్నదని,కాంగ్రెస్ పీసీసీ చీఫ్ పదవి గౌడ బిడ్డలకు రాబోతున్నదని రవీందర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజు గౌడ్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాగుల కిరణ్ కుమార్ గౌడ్, వరంగల్, కామారెడ్డి జిల్లాల అధ్యక్షులు వెంకట్ గౌడ్, రవి గౌడ్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్,రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, నాయకులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదును పూర్తి చేయాలి

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింతా క్రాంతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

యూత్ కాంగ్రెస్ సభ్యత్వాలను విజయవంతంగా పూర్తి చేయాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింత క్రాంతి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతా క్రాంతి హాజరై మాట్లాడారు. యూత్ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులుగా ఇస్సర్ ఖాన్ ని, నియోజకవర్గ అధ్యక్షుడిగా మారం సుమన్ రెడ్డి నీ, జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్ లాల్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా అశ్విన్ రాథోడ్‌ను మండల కేంద్ర యువతి యువకులు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రేవంత్ యాదవ్, నియోజకవర్గ కార్యదర్శి గోంది కిరణ్ ,మండల ఉపాధ్యక్షులు కొరం రామ్మోహన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కు రణదీప్ గౌడ్ మరియు వివిధ గ్రామాల యూత్ నాయకులు పాల్గొన్నారు.



అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలి

-ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ములుగు జిల్లా శాఖ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయకుండా జిల్లా విద్యాశాఖాధికారి ఏక పక్షంగా తన ఇష్టానుసారంగా నిబంధనలు ఖాతరు చేయకుండా టీచర్ల సర్దుబాటు ప్రక్రియకు మళ్లీ తెరలేపారనీ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ములుగు జిల్లా శాఖ ఉపాధ్యాయులు అన్నారు. ఆదివారం మండలంలోని పసర గ్రామంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ములుగు జిల్లా శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశం ఉద్దేశించి సంబంధిత ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా మ్యూచ్యువల్ సర్దుబాట్ల పేరుతో అవినీతి కి అక్రమాలకు పాల్పడుతూ ములుగు జిల్లా విద్యాశాఖాధికారి ప్రత్యేకతను చాటుతున్నారని అన్నారు. ఈ అక్రమ సర్దుబాట్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వెంకటాపూర్ మండలంలోని ఎంయుపిఎస్ నారాయణపూర్‌లో ఉన్న ఉపాధ్యాయున్ని తాడ్వాయి మండలంలోని ఎంపీపీఎస్ గోనెపల్లికి, గోనెపల్లి ఉపాధ్యాయున్ని నారాయణపూర్‌కు, ఏటూర్ నాగారం మండలం చిన్న బోయినపల్లి, ములుగు మండలంలోని రామ్ నగర్ తండా ఉపాధ్యాయుల పరస్పర సర్దుబాట్లు ఏ నిబంధనల ప్రకారం చేశారో తెలపాలని జిల్లా విద్యాశాఖాధికారిని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేసింది. ఇప్పటికైనా ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి హేతుబద్ధంగా సర్దుబాట్లు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ములుగు జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చాపబాబు,జిల్లా నాయకులు వాసుదేవ రెడ్డి,గన్ రెడ్డి ఆదిరెడ్డి,హట్కర్ సమ్మయ్య రేగా నరేంద్ర కుమార్ చంద్రారెడ్డి, సూర్య తదితరులు పాల్గొన్నారు.



దశదినకర్మకు హాజరైన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని నర్సాపూర్(పిఏ) గ్రామానికి చెందిన వడ్డెర సంఘం రాష్ట్ర జేఏసీ కన్వీనర్ తుర్క వీరబాబు తండ్రి, తుర్క అప్పయ్య గత వారం రోజుల క్రితం మతి చెందగా, ఆదివారం దశదినకర్మకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కీర్తిశేషులు తుర్క అప్పయ్య నోట్లో నాలుక లేకుండా కలివిడిగా అందరితో ఉండేవాడని గుర్తు చేశారు. ఆయన మంచి స్వభావి అని అన్నారు. ఆయన మరణం తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సాపూర్ (పిఏ) మాజీ సర్పంచ్ నరసింహ స్వామి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి పులి రవి గౌడ్, మాజీ ఎంపిటిసి యాప మోహన్ రావు, యూత్ నాయకులు మర్రి నరేష్, సీనియర్ నాయకులు పల్నాటి సత్యం, ఓర్సు రామారావు, మొక్క దుర్గయ్య, రతన్ సింగ్, అల్లెం సాంబశివరావు, నాలి ఎర్రయ్య, జాజా వెంకటయ్య, గాందెర్ల కాంతారావు, మాజీ మండల అధ్యక్షుడు బండారు చంద్రయ్య, పసర మాజీ జెడ్పిటిసి కోటి, పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు బంధుమిత్రులు పాల్గొన్నారు.



అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుంది

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

రెండు లక్షల లోపు రుణమాఫీ రైతులందరికీ వర్తిస్తుంది అధైర్య పడద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గనపాక సుధాకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ రైతులు ధర్నాలు రాస్తారోకోలు చేయవద్దని, ఎలాంటి సందేహాలు ఉన్న సమీపంలోని వ్యవసాయ శాఖ కార్యాలయానికి నివత్తి చేసుకోవాలని సూచించారు. రుణమాఫీ పొందిన రైతులు వారి గ్రామాలలో, మండలాలలో, జిల్లలో రాష్ట్ర మంతట సంబరాలు జరుపుకుంటుంటే అది ఓర్వలేక ప్రతి పక్ష పార్టీ బీఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే దిశగా కాంగ్రెస్ పార్టీ పై దుర్ప్రచారం చేస్తూ అక్కడక్కడా వారి పార్టీ వ్యక్తులతో ధర్నాలు చేయిస్తూ కాంగ్రెస్ పార్టీ పై విషం కక్కుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కత్తెర పెళ్లి భాస్కర్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి ఓరుగంటి అనీల్, జిల్లా పార్టీ సీనియర్ నాయకులు మాదారపు రాజు, జిల్లా పార్టీ సీనియర్ నాయకులు పెండ్యాల రామస్వామి పాల్గొన్నారు.



వంట కార్మికులను తొలగించొద్దు

ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఎండీ ఫర్వీణ

నవతెలంగాణ-తాడ్వాయి

గత ఎన్నో సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న పాఠశాల వంట కార్మికులను తొలగించకుండా జీవో ను విడుదల చేయాలని, మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రైవేటుపరం చేసే విధానం విరమించుకోవాలని ఏఐటీయూసీ ములుగు జిల్లా సహాయ కార్యదర్శి ఎం డి పర్వీణ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశం భవాని, అధ్యక్షతన ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ములుగు జిల్లా సహాయ కార్యదర్శి ఎండి ఫర్వీణ మాట్లాడారు. గత 24, సంవత్సరాలుగా పాఠశాలలో స్వంత డబ్బులు పెట్టి, వంటలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తూ పెట్టిన పెట్టుబడి బిల్లుల వేతనాలు నెలల తరబడి పెండింగ్లో ఉన్నా ఆదాయం ఉన్నా లేకపోయినా భవిష్యత్తు ఉంటుంది అనే ఆలోచన తో ఇన్నాళ్లు వెట్టి చాకిరీ చేశమన్నారు. వంట కార్మికులను ఈ మధ్య కాలంలో రాజకీయ, ఇతరత్రా కారణాల వల్ల కార్మికులను తొలగించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి కార్మికులను తొలగించకుండా జిఓ విడుదల చేయాలని కోరారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు, రూ.10వేల వేతనం వెంటనే చెల్లించాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చే నెల 9,10, తేదీలలో టోకెన్ సమ్మెకు ప్రతి ఒక్క వంట చేసే కార్మికులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో, జె యమలీల, అనసూర్య రాధిక, యన్,నిర్మల, ఊకె లావణ్య, ఆర్ మాధవి, యం డి రూభిన, ధర్గం లక్ష్మి, అనసూర్య పాల్గొన్నారు.



కెసిఆర్‌ను కలిసిన సతీష్‌రెడ్డి

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను టిఎస్ రెడ్కో మాజీ చైర్మన్, బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం కేసీఆర్‌ను కలిసి బోకినందించి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా కెసిఆర్ సతీష్‌రెడ్డిని ఆశీర్వదించి కొద్దిసేపు ఆయనతో చర్చించారు. గతంలో జరిగిన ఎన్నికలు, ఇకముందు జరిగే రాజకీయ పరిణామాల పట్ల కెసిఆర్ దిశ నిర్దేశం చేసినట్టు తెలిసింది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
సోమవారం ఆగస్టు 26, 2024
www.navatelangana.com

ఘనంగా పోచమ్మ బోనాల పండుగ

నవతెలంగాణ-దామెర

మండలంలోని ఒగ్లాపూర్‌లో శ్రావణమాసంలో ప్రజలందరూ పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఉండాలని గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఆదివారం రోజు కావడంతో పోచమ్మ తల్లికి కోడిపుంజులతో యాట పిల్లలతో బోనాలు నెత్తిన ఎత్తుకొని డప్పు సప్పులతో వెళ్లి అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లికి మొక్కులు సమర్పించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మన్యం ప్రకాశ్ రెడ్డి, సీనియర్ నాయకులు దామెర శంకర్, కిన్నెర కోటి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాసమల్ల కిరణ్, దామెర చేరాలు, పోలు ప్రశాంత్, దామెర కుమారస్వామి, రవి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



వేలేరు : మండల కేంద్రం వేలేరు, మల్లికుదుర్ల తదితర గ్రామాలలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజున గ్రామాల్లో ప్రజలు బోనాలు ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయలుదేరారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. శివసత్తులు, యాదవ రాజుల డోల్ల కళాకారుల విన్యాసాలతో యువకుల కేరింతల మధ్య బోనాలు ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, గోదల రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ బాల్లె వెంకటేశ్వర్లు, మాజీ వార్డు సభ్యుడు సమ్మయ్య యాదవ్, మాజీ ఎంపీపీ రవీందర్‌యాదవ్, కోటిలింగం సాంబయ్య మహేందర్ రవి, యాదవ డొల్ల సంఘం అధ్యక్షుడు గట్టయ్య ఉపాధ్యక్షుడు రవి పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల కేంద్రంతో పాటు నీరుకుళ్ల పెంచికలపేట, కామారం, పెద్దపూర్ , గుడెప్పహడ్ ఆయా గ్రామాల్లో ఆదివారం ప్రజలు పోచమ్మ బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సమేతంగా డప్పు వాయిద్యాలతో పోచమ్మ గుడికి చేరుకొని పోచమ్మ తల్లికి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బీఆర్ఎస్ నాయకులకు 'నన్నపునేని' పరామర్శ

నవతెలంగాణ-వరంగల్

12వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు పరికిపండ్ల రాంబాబు, ముంద్రాతి సాంబయ్యను ఆదివారం మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ పరామర్శించి ధైర్యం చెప్పారు. పరికిపాండ్ల రాంబాబు కాలుకు ఫ్రాక్చర్ కావడం, ముంద్రతి సాంబయ్య చేతికి గాయం కావడంతో విషయం తెలుసుకున్న ఆయన వాళ్లని పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట 12వ డివిజన్ ఇంచార్జ్ రాంకీ యాదవ్, కూడా మాజీ డైరెక్టర్ మోడెం ప్రవీణ్, మార్కండేయ కాలనీ అధ్యక్షుడు బూర రమేష్, బైరి నర్సయ్య, పవన్, కావటి రమేష్ మంద్రాతి అనిల్, అఖిల్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మాందారిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లం శంకర్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. ఆదివారం భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు చిందం రవి, నిమ్మల రమేష్, రేణికుంట్ల సదయ్య, జిన్నా రాజేందర్, సాదు నాగరాజు, ఎండి. వలి హైదర్, కానుగంటి సదానందం, మారపల్లి కట్టయ్య పాల్గొన్నారు.



సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా శ్రీనివాస్‌రావు, బాలమల్లేష్

రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలలో ఎన్నిక


నవతెలంగాణ-వరంగల్

భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా తక్కళ్లపల్లి శ్రీనివా సరావు, ఎన్. బాలమల్లేష్ ఎన్నికయ్యారు. మూడు రోజుల పాటు హనుమకొండ జిల్లా కేంద్రంలో జరిగిన సిపిఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావే శాలలో వీరిని ఎన్నుకున్నారు. అలాగే రాష్ట్ర కార్య వర్గానికి ఆహ్వానితులుగా హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ని ఎన్నుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు హనుమకొండలో నిర్మాణ కౌన్సిల్ సమావేశా ల నిర్ణయాలను మీడియాకు విడుదల చేశారు. రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా ఎన్నికైన వరంగల్ కి చెందిన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, మేడ్చల్ జిల్లాకు చెందిన బాలమల్లేష్ విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్‌లో చేరి పలు బాధ్యతలు నిర్వహించి అంచెలంచెలుగా ఎదిగారు. విద్యార్థి నాయకులుగా పనిచేసిన అనంతరం సీపీఐలో నాటి ఉమ్మడి జిల్లాలకు కార్యదర్శులుగా పనిచేసి కార్యదర్శులుగా ప్రజాసమస్యలపై పోరాటాలు నిర్వహించారు. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా కొనసాగుతున్న వీరిని రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులకు, పార్టీ రాష్ట్ర, జాతీయ నాయకులుకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీని రాష్ట్రంలో బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశాలలో సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, పశ్య పద్మ, బాగం హేమంత రావు, కలవేణ శంకర్, బాల నర్సింహా, ఈ. టి. నర్సింహా,వీఎస్ బోస్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని దామర గ్రామంలో ఆదివారం రాజరాజేశ్వర ఆలయ నూతన కమిటీ ఎన్నుకున్నారు. కొమ్మిడి లచ్చిరెడ్డి అధ్యక్షుడుగా ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యక్షుడిగా చల్లా నరేందర్‌రెడ్డి, మద్దె రాములు, ప్రధాన కార్యదర్శి బొప్పారాజు సురేందర్‌రావు, కోశాధికారిగా కొమ్మిడి వెంకన్న, భజన మండలి గుర్రపు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి మంతుర్తి కొమురయ్యయాదవ్, ఆడిటర్ చల్లా ప్రతాప్‌రెడ్డి,కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు.



రైతులను రుణ విముక్తి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

రైతులను విముక్తి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్‌రెడ్డి అన్నారు. హనుమకొండ ఆదివారం కాకతీయ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రుణ మాఫీ నిధులను విడుదల చేసి లక్షలాది మంది రైతులకు రుణమాఫీ చేసిందని, రైతుల ఖాతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి డబ్బు జమ చేయించారని అన్నారు. రుణవిముక్తి పొందిన లక్షల మంది రైతులు తమ ఇళ్లలో పండుగ చేసుకుంటుంటే మరోవైపు బీఆర్ఎస్ నాయకుల కళ్లు మండుతున్నాయని విమర్శించారు. సాంకేతిక కారణాలతో రైతు రుణమాఫీ కానీ కొద్ది మంది రైతుల విషయంలో వాస్తవాలను వక్రీకరించి బీఆర్ఎస్ నాయకులు గగ్గోలు పెడుతుండడం సిగ్గు చేటని విమర్శించారు.



ముగిసిన అండర్-9 చదరంగ పోటీలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ నగరంలోని రెడ్డి కాలనీ నందు గల రోజరీ హై స్కూల్ పాఠశాలలో నిర్వహించిన అండర్ నైన్ చదరంగం ఎంపిక పోటీలకు సుమారు 50 మంది బాలబాలికలు హాజరైనట్లు నిర్వహణ కార్యదర్శి కన్నా ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం విజేతలకు రోజరీ హై స్కూల్ డైరెక్టర్ అల్లం సునీల్‌రెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు మెడల్స్ అందజేశారు. గెలుపొందిన బాల బాలికలు బాలికల నుండి నలుగురు, బాలుర నుండి నలుగురు త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్బిటర్స్ శ్రీనివాస్, ప్రేమ్, వైశాలి, కన్నా పాల్గొన్నారు.



ఎమ్మెల్యేలు పార్టీ మారితే పదవిని రద్దు చేయాలి

కాంగ్రెస్‌తో ఐక్యత ఉన్నా సమస్యలపై పోరాటం
హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చొద్దు
సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఒక పార్టీ నుండి గెలిచి మరో పార్టీలోకి మారే ఎమ్మెల్యేల పదవిని తక్షణమే రద్దు చేసే విధానం రావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం హనుమకొండ సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేలు పార్టీ మారితే చట్టంలో ఉన్న లొసుగులతో అనర్హత విషయం ఏళ్ల తరబడి నానుతున్నదని, పార్టీ మారితే వెంటనే పదవి రద్దు చేయాలన్నారు. అలాగే నియోజకవర్గ ప్రజలను మోసం చేసినందుకు క్రిమినల్ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ అస్థిత్వ పోరాటం చేస్తున్నదని, పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపుల వల్ల గతంలో నష్ట పోయినందున కాంగ్రెస్ పార్టీ కూడా వాటిని ప్రోత్సాహించవద్దన్నారు. ఇటీవల అసెంబ్లీలో సరైన విధంగా చర్చలు జరుగడం లేదని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పరం వాగ్వివాదానికే సమయం సరిపోతున్నదని అన్నారు. రెండు పార్టీలు నిర్మాణ పద్ధతులలో మాట్లాడకుండా గందరగోళం సృష్టించి సమయం వృదా చేస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌పై వ్యతిరేకత కారణంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని సకాలంలో నెరవేర్చే దిశగా సాగాలన్నారు. నేటికి ఫీజు రీఎంబర్స్ మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలు, గ్రామ పంచాయతీలలో పనులకు పెండింగు బిల్లులు తదితర సుమారు 70వేల కోట్ల బిల్లులు చెల్లించాల్సి ఉందని,సాకులు చెప్పకుండా అర్హులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని, ప్రభుత్వం రూ. 31వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి మూడు విడతలలో రూ. 18,540 కోట్లు మాత్రమే మాఫీ చేశారని అన్నారు. రాష్ట్రంలో అసంఘటిత రంగ కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని, ఆ దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ లో హైడ్రా పేరుతో సామాన్యుల ఇండ్లు కూలగొట్టడం సరికాదని, దశాబ్దాల నుండి నివసిస్తున్న వారికి అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హనుమకొండలో మూడు రోజుల పాటు జరిగిన పార్టీ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలలో నిర్మాణపరంగా చర్చలు జరిగాయని, ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై చర్చించామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో ఒకవైపు ఐక్యంగా ఉంటూనే మరోవైపు సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. తాము స్వతహాగా బలపడుతూనే అవసరం అయితే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మిత్రపక్షాలతో కలిసి ముందుకు సాగుతామని చెప్పారు. ఇటీవల కాలంలో కమ్యూనిస్టులు లేని లోటును ప్రజలు గుర్తిస్తున్నారని, అసెంబ్లీలో ఒక్కరం ఉన్నా సమస్యలపై గళం ఎత్తుతున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో అన్ని వర్గాల ప్రజల సమస్యలపై పనిచేస్తామన్నారు. సెప్టెంబర్ 2న అధిక ధరలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగే ధర్నాలలో పాల్గొంటామన్నారు. సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరిగే తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నదన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఎన్. బాలమల్లేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారథి, జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, మేకల రవి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్,, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, షేక్ బాష్ మియా,ఎన్.అశోక్ స్టాలిన్,మండ సదాలక్ష్మి, నాయకులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, బాషబోయిన సంతోష్, కొట్టెపాక రవి,కె.వెంకటరమణ,యేషబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష హోదా కోల్పోవడం ఖాయం

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ-పరకాల

మరికొద్ది రోజుల్లోనే బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష హోదా కోల్పోవడం ఖాయమని రేవూరి ప్రకాష్‌రెడ్డి హితవు పలికారు. ఆదివారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. రైతుల రుణమాఫీలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న ధర్నాలో నాయకులు తప్ప రైతులకు కనపడటం లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారంగా రెండు లక్షల లోపు రుణం ఇచ్చి తీరుతుందని అన్నారు. రుణమాఫీ విషయంలో రైతులకు ఏమైనా సందేశాలు ఉంటే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు. కాలేశ్వరం ప్రాజెక్టు డిజైన్ లోపం, నాణ్యతా లోపంతో నిర్మించడంతో నేడు రైతులకు ఉపయోగం లేకుండా పోయిందని, అందుకు కారణం గత ప్రభుత్వమని మండిపడ్డారు. గత ప్రభుత్వ పాలనలో కెసిఆర్ కుటుంబ పాలన చేశారని, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీలో నాయకులు ఉండరని, చివరికి మిగిలేది పార్టీలో కెసిఆర్, కేటీఆర్, హరీష్‌రావు, కవితలు తప్ప ఎవరు ఉండరని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందికర పరిస్థితిలో ఉన్నా కూడా ఆర్థిక క్రమశిక్షణ ద్వారా వెసులుబాటు కల్పించుకుంటూ ప్రతి నెలా 7వేల కోట్ల అప్పులను చెల్లిస్తూ ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తుందని అన్నారు. ప్రజలతో ఎన్నికైన కెసిఆర్ ప్రభుత్వం మెగా , ఎల్ అండ్ టి కంపెనీకి ఆర్థిక వనరులు దోచిపెట్టి ఏడు లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి 49 వేల కోట్ల పెండింగ్ బిల్లులను పెట్టిందని మండిపడ్డారు. రాష్ట్రంలో రాబోయే ఏ ఎన్నికల్లో నైనా టిఆర్ఎస్ పార్టీకి కనీసం సింగిల్ డిపాజిట్ రాదని ,అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటను అమలుపరుస్తూ సంక్షేమ పథకాలను నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కచ్చితంగా మంజూరు చేసి తీరుతుందని, ఎవరూ సందేహ పడాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విశ్వాసంతో ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమంటూ ముందస్తుగా నియోజకవర్గంలోని ప్రతి పట్టణ, మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ గెలుపే ధ్యేయంగా కృషి చేయాలని నాయకులను, కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి, మండల పార్టీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి , నాయకులు సోదా రామకృష్ణ ,స్థానిక కౌన్సిలర్లు, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



రాజకీయ లబ్ధి కోసమే రుణమాఫీపై దుష్ప్రచారం

మండల కాంగ్రెస్ అధ్యక్షులు కె రమేష్

నవతెలంగాణ-ఆత్మకూరు

రాజకీయ లబ్ధి కోసమే బీఆర్ఎస్ పార్టీ రుణమాఫీ మీద దుష్ప్రచారం చేస్తుందని, అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరిగి తీరుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల శ్రేణులతో కలిసి అయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మొన్నటి వరకు అధికారంలో ఉండి రైతుల సమస్యల పైన ఏమాత్రం పట్టింపులేని బీఆర్ఎస్ నాయకులు పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి రోడ్డు మీదకు వచ్చి ధర్నాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ చేసే దుష్ప్రచారాన్ని రైతులు ఎవరు నమ్మరని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తుతు మంత్రంగా 30వేల రుపాయాలు మాత్రమే రుణ మాఫీ చేసి రైతుల నడ్డి విరిచారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ దళిత రాష్ట్రాన్ని చెప్పి వచ్చాక రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఏకకాలంలో రుణమాఫీ చేసిన దాఖలాలు లేవని, సాంకేతిక కారణాలవల్ల కొందరికి మాత్రమే రుణమాఫీ ఆగినట్టు తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకు తప్పక రైతు రుణమాఫీ జరిగి తీరుతుందని రమేష్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆత్మకూర్ సొసైటీ చైర్మన్ ఎరుకొండ రవీందర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బీరం సుధాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక -రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు పరికరాల వాసు, బరుపట్ల కిరీటి, పిఎసిఎస్ డైరెక్టర్ జైపాల్ రెడ్డి, అలువాల రవి, మండల అధికార ప్రతినిధి ఎంఏ గఫూర్, జిల్లా నాయకులు అర్షం అశోక్, ముద్దం సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు ఎంగేటి లింగన్న, ఉడుత రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.





మాజీ ఎమ్మెల్యే చల్లాకు సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ సవాల్

తనపై ఆరోపణలు చేసిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చర్చకు సిద్ధమా అని ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆత్మకూరు పీఏసిఎస్‌లో అక్రమాలు జరిగాయని బీఆర్ఎస్ నాయకులు చెప్పిన తప్పుడు సమాచారంతో తనను సస్పెండ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే ఆరోపించడం తగదన్నారు. తనపై ఆరోపణలపై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. మీడియా సమక్షంలో చర్చకు రావాలని, ఆత్మకూరు మండల కేంద్రంలో రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇండ్లు కట్టిస్తానని మోసం చేసి ఇప్పుడు బిల్లులు ఇవ్వడం లేదని మండిపడ్డారు.ఆత్మకూర్ సొసైటీ చైర్మన్‌గా ఉన్న సమయంలో వందల మంది రైతులకు రుణాలు ఇప్పించానని,స్వచ్ఛంద కార్యక్రమాలు చేశానని తెలిపారు. తాను సొసైటీలో అక్రమాలకు పాల్పడలేదని, కొందరు కక్షపూరితంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

ఈజీఎస్ పనులపై 15వ సామాజిక తనిఖీ

ఇంటింటి సర్వే చేపడుతున్న సామాజిక తనిఖీ టీం సభ్యులు
మూడు విడుతలలో నిర్వహించనున్న గ్రామసభలు

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని 24 గ్రామాలలో ఏప్రిల్ 1, 2023 నుండి 2024 మార్చి 31 వరకు ఉపాధి హామీ పథకంలో రూ.3 కోట్ల 97 లక్షల నిధులతో చేపట్టిన ఉపాధి పనులపై 15వ సామాజిక తనిఖీ చేపడుతున్నారు. ఉపాధి హామీ పథకంలో జరిగిన చెరువు పనులు, నర్సరీ, మొక్కల పెంపకం, ఫీడర్ చానల్స్, ఓపెన్ వెల్, సిసి రోడ్లు, క్రీడా ప్రాంగణాలు, పంచాయతీరాజ్ శాఖలో జరిగిన సిసి రోడ్లు, స్మశాన వాటికలు, పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం, అటవీ శాఖ ఆధ్వర్యంలో జరిగిన హరితవనం ప్లాంటేషన్ పనులపై సామాజిక తనిఖీ సభ్యులు తనిఖీ చేస్తున్నారు. మండలంలోని 24 గ్రామాలను మూడు విడుతలలో ఇంటింటి సర్వే చేపట్టి గ్రామ సభలను నిర్వహించనున్నట్లు ఎస్ఆర్పీలు నాగరాజు, రజితలు తెలిపారు. మొదటి విడతలో ఈ నెల 28న కాట్రపల్లి, గోవిందాపూర్, మాందారిపేట, వసంతాపూర్, మైలారం గ్రామాలలో సర్వే చేపట్టి గ్రామసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. 29న పెద్దకొడపాక, కొప్పుల గ్రామాలలో, 30న శాయంపేటలో గ్రామసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండవ విడతలో ఈ నెల 31న ప్రగతిసింగారం, సూర్య నాయక్‌తండాలో, సెప్టెంబర్ 1న హుస్సేన్పల్లి, పత్తిపాక, నేరేడుపల్లి, గట్ల కానిపర్తి, గంగిరేణిగూడెం, జోగంపల్లి గ్రామాలలో గ్రామసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మూడో విడతలో సెప్టెంబర్ 3న రాజుపల్లి, కొత్తగట్టుసింగారం, నూర్జహాన్ పల్లి, సూరంపేట, నరసింహులపల్లి, సాదోనిపల్లి, ఆరేపల్లి, అప్పయ్యపల్లి గ్రామాలలో గ్రామసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాలలో గ్రామసభలు పూర్తయ్యాక అధికారుల ఆదేశానుసారం మండల కేంద్రంలో ఓపెన్ ఫోరం నిర్వహించనున్నట్లు తెలిపారు. 8సామాజిక టీం బందాలు గ్రామాలలో ఇంటింటి సర్వే చేపడుతున్నట్లు ఎస్ఆర్పిలు నాగరాజు, రజితలు తెలిపారు.



మహాలక్ష్మి పథకంతో నష్టపోతున్న ఆటో కార్మికులు

ప్రతి ఏటా రూ.20వేల రూపాయలు ప్రకటించాలి
రూ. వెయ్యి కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుడిమల్ల రవికుమార్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్థికంగా నష్టపోతున్న ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి ప్రతి ఏటా ఆటో కార్మికులకు 20వేల రూపాయలు ప్రకటించాలి. 1000 కోట్లతో ఆటో డ్రైవర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అదివారం హన్మకొండలోని ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ఆటో డ్రైవర్స్ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి రాజు ఆధ్వర్యంలో జరిగింది ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది గుడిమళ్ల రవికుమార్ అతిథులుగా జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవి కుమార్, ఐఎఫ్‌టియు అనుబంధ సంఘం మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఉయ్యల ప్రవీణ్ బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యండి హబీబ్, జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జేరిపోతుల కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే వారికి రూ. నెలకు 20వేలు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం రూ.1000 కోట్లతో ఆటో డ్రైవర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆటో రిక్షాలపై ట్రాఫిక్ పెనల్టీలని నిలిపి వేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో శానబోయిన రాజ్ కుమార్,మోడెం విద్యాసాగర్,దార మధు, చల్లవిక్రమ్, కట్ట రామ్‌కుమార్, అక్కినపల్లి అంజయ్య మర్రి కృష్ణ, మద్దెల రాజేందర్, ఆవుల నవీన్ కుమార్, పిల్లి ఆనంద్, మాతంగి శివరాజ్, ఆమంచ ప్రశాంత్, ఆకుల వెంకటేశ్వర్లు, గుండాల రాజు, పెసరు శివ తదితరులుపాల్గొన్నారు.



గుంతలను పూడ్చి ఔదార్యం చాటుకున్న పోలీసులు

నవతెలంగాణ-శాయంపేట

పరకాల హనుమకొండ నేషనల్ హైవే మందారిపేట, కొత్తగట్టు సింగారం శివారులోని స్టేజి సమీపంలో రోడ్డు గుంతలమయంగా మారి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో ఆదివారం పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, పరకాల రూరల్ సీఐ పి. రంజిత్ రావు సందర్శించి గుంతలను పరిశీలించారు. ప్రమాదాల నివారణ కోసం స్థానిక క్రషర్ల యజమానులతో మాట్లాడి డస్ట్ తో కానిస్టేబుల్ శ్రీనివాస్, హోంగార్డు రాజుతో గుంతలను పూడ్చివేయించారు. నేషనల్ హైవేపై ఏర్పడిన గుంతలను పూడ్చి వేయాలని కోరుతూ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా చర్యలు చేపట్టినట్లు సిఐ రంజిత్‌రావు తెలిపారు.



ఈవోకు డాక్టరేట్ బిరుదు ప్రదానం

నవతెలంగాణ-ఐనవోలు

సాంస్కృతిక సాహితీ సేవా ట్రస్ట్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక తమిళనాడు, ఒరిస్సా వారి సౌజన్యంతో ఆదివారం హైద్రాబాద్ రవీంద్ర భారతిలో దైవాజ్ఞ శర్మ చేతుల మీదుగా ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వర్‌రావుకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించినందున వారిని గుర్తించి వారికి డాక్టరేట్ బిరుదును ప్రదానం చేశారు.



అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-ఎలకతుర్తి

మండలంలోని సూరారం గ్రామంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం గ్రామస్థాయి సమావేశం గ్రామ అధ్యక్షులు మేకల చేరాలు అధ్యక్షతన జరిగినది. ముఖ్య అతిథులుగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, హనుమ కొండ జిల్లా కన్వీనర్ నమిండ్ల రవీందర్, మండల శాఖ అధ్యక్షులు ఆర్య రాజుతో పాటు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మొలుగూరి రమేష్, ఉపాధ్యక్షులుగా గోషిక రవి, పులింటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మారపాక సంపత్, కార్యదర్శులు గా బుగ్గ రాజేందర్, వేముల రాజు, కోశాధికారిగా బాబు, సలహాదారులుగా 9మందిని ఎంపిక చేశారు.



'వాగ్దేవి గ్లోబల్ స్మార్ట్'లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-నయీమ్‌నగర్

వాగ్దేవి గ్లోబల్ స్మార్ట్ స్కూల్లో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఆదివారం, సోమ వారం సెలవు కావడంతో కృష్ణా ష్టమి వేడుకలు శనివారం నిర్వ హించారు. విద్యార్థులు గోపిక, కృష్ణుని వేషధారణతో ఆట పాటలతో అలరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నల్ల వాసుదేవ రెడ్డి ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




గుర్తు తెలియని శవం లభ్యం

నవతెలంగాణ దామెర

దామెర మండలంలోని నేషనల్ హైవే 163 పై దామెర శివారు శ్రీహర్ష స్కూల్ వద్ద రహదారిపై గుర్తుతెలియని శవం లభ్యమైంది. శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి దాదాపు (35) వయసు ఉండి ఉంటాడు. గుర్తుతెలియని వాహనం ఢీకొట్టగా తలకు బలమైన గాయం కావడంతో రోడ్డుపై అక్కడికక్కడే మరణించాడు. అతడు ఛాయమన ఛాయా రంగు కలిగి పొడవు 5 అడుగుల 6 అంగుళాలు కలిగి ఉన్నాడు. బక్కగా ఉండి కోల ముఖం నలుపు రంగు టీ షర్టు నలుపు రంగు పాయింటు ధరించి ఉన్నాడు. చుట్టుప్రక్కల వారిని విచారించగా అతడు మహబూబాబాద్ జిల్లా బయ్యారం ప్రాంతానికి చెందిన వాడని తెలుస్తుందన్నారు. అతడి సమాచారం తెలిసిన వారు 8712685020కు ఫోన్ చేసి తెలుపగలరని దామెర పోలీసులు సూచించారు.

అర్హులకు గృహజ్యోతి !

అంతర్జాలంలో సవరణకు అవకాశం



నవతెలంగాణ-మల్హర్‌రావు

జీరో విద్యుత్తు బిల్లుల కోసం ఏడు నెలలుగా ఎదురుచూస్తున్న గహజ్యోతి లబ్ధిదారులకు ప్రభుత్వం తీపికబురు అందిం చింది. ఈ పథకంపై ప్రభుత్వం దృష్టిసారించడంతో చాలామందికి వచ్చే నెల నుంచి జీరో బిల్లులు రానున్నాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అర్హులకు సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఆన్లైన్లో నమోదు కాని దరఖాస్తులకు మోక్షం కలిగింది.ప్రజాపాలన కార్యక్రమంలో లబ్ధిదారులు దరఖాస్తులను సరిగా పూరించలేదు. దీంతో అర్హులైన పలువురు పథకం ఫలాలు పొందలేకపోయారు. కొందరు ఆపరేటర్లు అంతర్జాలంలో సరిగా నమోదు చేయకపోవడం, మరికొందరు ప్రజాపాలన కేంద్రంలో దరఖాస్తు చేసుకుంటున్న ప్రజలు అవాహన లేక ఆరు గ్యారంటీల్లో కొన్నింటిని నమోదు చేయలేదు. ఇలా నమోదు చేయని వారికి మొన్నటి వరకు నాట్ అప్లయ్ అనే సమాచారం వచ్చింది.దీంతో అర్హులు ఏడు నెలలుగా గహజ్యోతి పథకానికి దూరం కావాల్సి వచ్చింది. ప్రభుత్వం మొన్నటి వరకు సవరణకు మాత్రమే అవకాశం ఇచ్చింది. ఇప్పుడు నాట్ అప్లయ్ ని కూడా సవరించుకోవడానికి కొత్త విధానాన్ని తీసుకువచ్చారు. నవీకరణ అయిన వారికి వచ్చే నెల నుంచి సున్నా బిల్లులు రానున్నాయి.

ఇవి తప్పనిసరి

మల్హర్‌రావు మండలంలోని 15 గ్రామాల్లో గృహ విద్యుత్తు కనెక్షన్లు 5,571, వాణిజ్య 441, వ్యవసాయం 4320, ఇతరులు 241 ఉన్నాయి. రాయితీ పథకంలో వివరాలు నవీకరించుకునేవారు 3,600, నెలకు ప్రభుత్వం చెల్లిస్తున్న రాయితీ రూ.1.789 కోట్లు. ప్రజాపాలన దరఖాస్తుల సవరణకు మండల పరిషత్ కార్యాలయంలో కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గతేడాది దరఖాస్తుదారులు ఏ గ్రామ పరిధిలో దరఖాస్తు చేశారో అక్కడికే పోవాల్సి ఉంటుంది. ఇది వరకు దరఖాస్తు చేసుకున్న ప్రజాపాలన పత్రం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యుత్తు బిల్లులోని యూఎస్సీ నంబరును తీసుకెళ్లి అప్డేట్ చేయించుకోవాలి. అంతర్జాలంలో నమోదైన వారే పథకానికి అర్హులని అధికారులు స్పష్టం చేశారు.

మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌కి

స్వల్పంగా పెరిగిన వరద

2,21,410 క్యూసెక్కుల నీటి విడుదల



నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ-మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టుకు వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. మహాదేవపూర్ మండల పరిధి మేడిగడ్డ బ్యారేజ్ కి స్వల్పంగా వరద పెరిగింది. 2,21,410 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా అధికారులు 85 గేట్లు ఎత్తి అదే స్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు. అన్నారం బ్యారేజీకి స్వల్పంగా వరద పెరగడంతో 66 గేట్లు ఎత్తి అదేస్థాయిలో నీటిని దిగువకు వదు లుతున్నారు. వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండడంతో పరిసర ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద నీటి ప్రవాహం 7.570 అడుగులకు చేరుకుంది.

'రైతులు ఆందోళన చెందొద్దు'

నవతెలంగాణ-మహాదేవపూర్

రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసే భాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని, రైతులు ఆందోళన చెందొద్దని మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు. రూ.2లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులకు ఇప్పటికే విడతల వారీగా వారి ఖాతాలో డబ్బులు జమ చేశారని అన్నారు. తిరిగి రైతులు రుణాలు తీసుకునేందుకు అవకాశం ఇచ్చేలా ప్రభుత్వం బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. కావాలనే ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు కుయుక్తులు పన్నుతున్నాయిన ఆరోపించారు. గత పదేళ్లలో రైతులు రుణమాఫీ పేరిట ఆగం అయ్యారని, ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీతో రైతులకు న్యాయం చేస్తున్నదని అన్నారు. దీన్ని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రుణమాఫీ కానీ రైతులు సంబంధిత క్లస్టర్ వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించి అన్ని పత్రాలు ఇస్తే వారు పరిశీలిస్తారని, అనంతరం రుణమాఫీ అవుతుందని అన్నారు.

గ్రామాల్లో కానరాని స్పెషల్ ఆఫీసర్లు


యువైఎప్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపుయాదవ్



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పలు గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాపించి ప్రజలు అనారోగ్య సమస్యల బారిన పడుతుంటే గ్రామాల్లో విస్తతంగా పారిశుధ్య చర్యలు చేపట్టాల్సిన ప్రత్యేక అధికారులు మాత్రం కరువయ్యారని యువై ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాటారం, మల్హర్ మండలాల్లోని పలు గ్రామాల్లో ప్రజలు సీజ నల్ వ్యాధులతో నానా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఈగలు, దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారీనపడుతున్నారని అన్నారు. మండల వ్యాప్తంగా జ్వ రాలు ఎక్కువగా ఉన్న గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించడం లేదని సీజన్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించడం లేదన్నారు. ఆరోగ్య,ఉప కేంద్రాల్లో సిబ్బంది కొరతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే సిబ్బందిని నియమించాలని కోరారు. ప్రత్యేక అధికారులు స్పందించి స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని కోరారు.







27న గవర్నర్ పర్యటన... కోటగుళ్ళలో భారీ ఏర్పాట్లు

కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు

విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు మరమ్మతులు

ఏర్పాట్లను డీఎల్‌పీఓ వీరభద్రం పర్యవేక్షణ

నవతెలంగాణ-గణపురం

ఈనెల 27న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం తో పాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండల కేంద్రంలో ఉన్న శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను సందర్శించనున్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా మూడు రోజులపాటు చారిత్రక కట్టడాలను సందర్శించనున్నారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. 27న మధ్యాహ్నం మూడు గంటల నుండి 4గంటల వరకు ములుగు జిల్లా రామప్ప, జయశంకర్ జిల్లా గణపురం మండలం కోటగుళ్లలో గవర్నర్ పర్యటన కొనసాగనుంది. గవర్నర్ పర్యటనను పురస్కరించుకొని అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా కోటగుళ్లలో పారిశుధ్య పనులు రెండు రోజులుగా కొనసాగుతున్నాయి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేయడంతో పాటు ట్రాన్స్ కో ఏఈ వెంకటరమణ ఆధ్వర్యంలో చెట్లను తొలగిస్తున్నారు. డీఎల్‌పీఓ వీరభద్రం ఆధ్వర్యంలో పనులు కొనసాగుతున్నాయి. అదే విధంగా గవర్నర్ పర్యటనలో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఆయన మొక్కలు నాటనున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు హరిచంద్రరెడ్డి, విజేందర్, హేమంత్, రాకేష్ ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : ఎస్సై రేఖ అశోక్

నవతెలంగాణ-గణపురం



ప్రతి గ్రామంలో స్థానికులు సమిష్టిగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై రేఖ అశోక్ సూచించారు. మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం గ్రామస్తులకు సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలను అరికట్టవచ్చన్నారు. ఏదైనా సంఘటన జరిగితే నేరస్తులను తేలికగా గుర్తుపట్టవచ్చన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో ప్రతీ ఇంటి యజమాని భాగస్వామ్యంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ ఎస్ఐ లాలు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సైబర్‌నేరాల పట్ల ప్రజలకు అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం పోలిస్‌స్టేషన్ పరిధి కాళేశ్వరం గ్రామంలో ఎస్సై చక్రపాణి ఆధ్వర్యంలో ఆదివారం కమ్యూనిటీ పోలీసింగ్, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ప్రజలకు నూతన చట్టాల గురించి, సైబర్ నేరాల బారిన పడకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో వివరించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కు కాల్ చేసి రిపోర్ట్ చేయాలని సూచించారు. ప్రజలు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ప్రతి వాహనాదారుడు డ్రైవింగ్ లైసెన్స్, వాహన సంబంధిత పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. కాళేశ్వరం గ్రామంలో మహారాష్ట్ర, ఛతీస్‌ఘడ్ తదితర ప్రాంతాల నుంచి వస్తున్న అనుమాని తుల నుంచి ఫింగర్ ప్రింట్ ద్వారా చెక్ చేసి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

'బ్రిలియంట్ గ్రామర్'లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మల్హర్‌రావు మండలం పెద్దతూండ్ల గ్రామంలోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో ఆదివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వాల శశిధర్‌రావు మాట్లాడుతూ.. సాంస్కృతిక కార్యక్రమాలతో పిల్లల్లో ఆహ్లాదంతో పాటు జ్ఞానం పెంపొందుతుందని వివరించారు. పండుగలు మన సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీకలని తెలిపారు. కాగా, చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

ఫ్యామిలీ గెట్ టుగెదర్




నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ అధ్యక్షుడు లట్ల వెంకటేష్ సారథ్యంలో ఆదివారం కమిటీ సభ్యులకు ఫ్యామిలీ గెట్ టుగెదర్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పురుషులకు, మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. పురుషులను మూడు టీములుగా విభజించి క్రికెట్ పోటీలతోపాటు మహిళలకు , పిల్లలకు కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, స్పూన్ అండ్ లెమన్, చిర్రగోని తదితర ఆటల పోటీలు నిర్వహించారు. కమిటీ సభ్యులకు భోజన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు లట్ల రాజబాబు, నాయకులు కట్ల సంపత్, శంకర్, రాజు, లట్ల శ్రీనివాస్, సాంబయ్య, సుమ, కోమల, రచన తదితరులు పాల్గొన్నారు.

నాట్యమయూరి అవార్డుకు 'అలకనంద రాథోడ్' ఎంపిక

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఆంధ్రప్రదేశ్ ఎక్స్-రే లిటరరీ కల్చరల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడలో మదర్‌థెరిసా జయంతి సందర్భంగా మదర్‌థెరిసా అవార్డు వేడుకలు జరగనున్నాయి. జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం ఆన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన భరత నాట్య వర్ధమాన కళాకారిణి కుమారి అలకనంద రాథోడ్ తన నృత్య ప్రదర్శన ప్రదర్శిస్తూ ప్ర ముఖుల చేతుల మీదుగా నాట్య మయూరి అవార్డుని అందుకోను న్నారని చిన్నారి తల్లీదండ్రులు ఆది వారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ కూతురు ఈ అవార్డ్‌కు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశ్వారు. అలాగే మండల వాసులు అభినందనలు తెలిపారు.

నిధులు.. పనులు !



(ఫైల్)

'అభివృద్ధి దిశగా జయశంకర్-భూపాలపల్లి'

నాడు కుగ్రామంగా ఉన్న జయశంకర్-భూపాలపల్లి జిల్లా దినదినాభివృద్ధి చెందుతూ జిల్లాకేంద్రంగా అభివృద్ధిలో దూసుకుపోతోం ది. ప్రకృతిసిద్ధమైన సహజ వనరులు జిల్లాలో పుష్కలంగా ఉండడంతో పరిశ్రమల ఏర్పా టుకు, ఇతర అభివృద్ధి పనులకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తోంది. ఇటీవల మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు సైతం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కూడా చేశారు. దీంతో జిల్లా మరింత అభివృద్ధి కానుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



(ఫైల్)



(ఫైల్)

నవతెలంగాణ-భూపాలపల్లి

పుష్పపరిశ్రమల స్థాపనకు రాయితీలు కల్పిస్తుండడంతోపాటు గణపురం మండలం, మైలారం గ్రామంలో 60 ఎకరాలలో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు శంఖుస్థాపన కూడా చేశారు. పారిశ్రామిక పార్కు ఏర్పాటు ద్వారా ఈ ప్రాంత యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. టిఎస్ఐపాస్ ద్వారా 25 యూనిట్లుకు 46 అనుమతులతో రూ.58కోట్ల88 లక్షలు కాగా 285మందికి ఉపాధి లభించనుంది. టి ఐడియా, టి ప్రైడ్ పథకాల ద్వారా 11 యూనిట్లుకు రూ. 37లక్షల33వేలు సబ్సిడి మంజూరు చేశారు. ఎస్సీ, ఎస్టీ దివ్యాంగ పారిశ్రామిక వేత్తలకు టి ప్రైడ్ పథకం ద్వారా 44 యూనిట్లుకు రూ.7కోట్ల41లక్షల సబ్సిడి మంజూరు చేశారు. అలాగే రామప్ప చెరువు నుండి ములుగు, ఘన్పూర్ వరకు రూ.20 కోట్లతో చేపట్టిన డైరెక్ట్ ఫీడర్ ఛానల్ పనులు పురోగతిలో ఉన్నాయి. రూ.10.21 కోట్లతో చేపట్టిన చలి వాగు ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు కూడా పురోగతిలో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. పెరుగుతున్న జనాభాకనుగుణంగా మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాలు కల్పనకు రూ.1.20కోట్లతో రెడ్ క్రాస్ భవనం, మురుగు కాల్వలు విర్మాణం వంటి వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.20 కోట్లతో అంతర్గత రహదారులు, సిసి రోడ్లు నిర్మించారు. టిజిబిపాస్ ద్వారా ఇండ్ల నిర్మాణానికి సత్వర అనుమతులు మంజూరు చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. అలాగే చర్చిలకు ప్రహరీల నిర్మాణానికి రూ.8.49 లక్షలు మంజూరు చేశారు. అలాగే టేకుమట్ల మండలం రాఘవరెడ్డి పేట బ్రిడ్జి మరమ్మతులకు రూ.4కోట్ల70 లక్షలతో పనులు చేపట్టగా కొనసాగుతున్నాయి. అలాగే నిరుపేదల సొంతింటి కల నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నియోజకవర్గానికి 3వేల 500 గృహాలు మంజూరు కానున్నాయని స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొం టున్నారు.

పాఠశాలలు, అంగన్‌వాడీలకు మహర్దశ

265 పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టారు. బాలికలకు మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.14 కోట్లు మంజూరు చేశారు. అలాగే 644 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా 55 మిని అంగన్వాడీ కేంద్రాలను అప్‌గ్రేడ్ చేశారు. 10 అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు రూ.82.50 లక్షలు మంజూరు చేశారు. రూ. 20 లక్షలతో 34 అంగన్వాడీ కేంద్రాలకు రంగులు వేయించారు. 12 అంగన్వాడీ భవనాల నిర్మాణానికి రూ.2.40 కోట్లు మంజూరు చేశారు. అలాగే రూ.1.10కోట్లతో బాలల సంరక్షణ కేంద్రాన్ని నిర్మిస్తున్నారు. రూ.65లక్షలతో సఖి భవన నిర్మాణం చేపట్టారు. కాగా, పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసి జిల్లాను అభివృద్ధిలో ముందంజలో నిలపాలని, పెండింగ్ పనులు కూడా చేపట్టి జిల్లా వాసుల సమస్యలు పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

సీడ్స్, పెస్టిసైడ్స్ మండల కమిటీ అధ్యక్షులుగా గండి శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

కేసముద్రం మండల సీడ్స్, పెస్టిసైడ్స్ సభ్యుల నూతన కమిటీని ఆదివారం మండల కేంద్రంలో సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా కల్వల గ్రామానికి చెందిన గండి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా ముదిగిరి సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా కంచ అశోక్, కోశాధికారిగా భూక్య రమేష్, సహాయ కార్యదర్శిగా కత్తుల లింగస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా కోరుకొండ వెంకట్, కంచ విజేందర్, నీలం ఎలేందర్, కొత్త వాసుదేవ రెడ్డి, బోడ యాకన్న, ముఖ్య సలహాదారులుగా భైరబోయిన అశోక్, నూకల వెంకన్న లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గండి శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మరోసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కమిటీ మండలంలో అందరికీ ఆదర్శంగా ఉంటూ రైతుల పట్ల, డీలర్ల పట్ల కంపెనీ అందుబాటులో ఉండాలన్నారు. మనలో ఎవరికీ ఏ సమస్య వచ్చినా అందరం కలిసికట్టుగా పరిష్కరించుకోవాలని అన్నారు. అప్పుడే అందరికీ ఆదర్శంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల ప్రతినిధులు రవి, నవీన్, సందీప్ కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కస్తూరిబా గాంధీ పాఠశాలలు, కాలేజీలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. ఆదివారం కస్తూరిబా గాంధీ స్కూల్లో నాన్ టీచింగ్ సిబ్బందితో అగస్ట్ 30న ఛలో హైదరాబాద్ కరపత్రం విడుదల చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో రవి మాట్లాడుతూ నూతన ప్రభుత్వం కస్తూర్బా గాంధీ స్కూల్ అండ్ కాలేజీలలో బోధన సిబ్బంది వయస్సు 65 సంవత్సరాలకు పెంచాలని, రిటైర్ అయిన వారికి రూ.5లక్షల పరిహారం ఇవ్వాలని అన్నారు. చట్టం ప్రకారం ప్రతి ఒక్కరికి నెలకు రూ.18 వేల జీతం చెల్లిస్తూ పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యా బోధనలో ఉన్న అన్ని శాఖల వారికి సమాన వేతనాలు ఇవ్వకుండా తేడాలు చూడటం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ లోపాలను సరిచేయాలనే డిమాండ్ తొ ఆగస్టు 30న చలో ఎస్పిడి కార్యాలయం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాదులోని స్కూల్ ప్రాజెక్ట్ ఆఫీస్ ముందు ఉదయం 11 గంటలకు జరిగే దర్నలో నాన్ టీచింగ్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు పాడియా బీకు, విజయ, లత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



దాతృత్వం చాటుకున్న చిలువేరు సమ్మయ్యగౌడ్

దహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మలిశెట్టి సురేష్ తండ్రి వీరయ్య ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ నేపథ్యంలో దహన సంస్కారాలకు ఆ నిరుపేద కుటుంబం ఇబ్బంది పడుతున్నారని స్థానికులు సమ్మయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ బాధితుడి ఇంటికి చేరుకొని వీరయ్య పార్థివ దేహానికి పూలమాలలతో నివాళులర్పించారు. బాధితుడి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. మృతుడి కుటుంబానికి అన్ని వేళల అండగా ఉంటానని దహన సంస్కారాలకు రూ.8,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలు ఏ కష్టంలో ఉన్న తన దష్టికి తీసుకువస్తే తన వంతు సాయంగా సహాయం చేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబాల పట్ల చిలువేరు సమ్మయ్య గౌడ్ చూపుతున్న దాతత్వానికి గ్రామస్తులు సమ్మిగౌడ్‌ను ఈ సందర్భంగా అభినందించారు. సమ్మిగౌడ్‌తో పాటు ఎర్రం శెట్టి అశోక్,వల్లందాస్ రవి,తుంపిల్ల వెంకన్న, రాంబాబు, చిట్ల సోమన్న, కొండేటి కళాధర్, బెజ్జం నాగన్న రబ్బాని, గుంశావళి తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం

ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న


నవతెలంగాణ-గూడూరు

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు. మండల కేంద్రంలో రెండవ రోజు జరిగిన ఎంసిపిఐయు పార్టీ రాజకీయ శిక్షణ తరగతుల కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కంచ వెంకన్న పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో ప్రజలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కోసం అర్జీలు పెట్టుకోవడం ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. మహబూబాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని, మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, మున్నేరు వాగు పాకాల వాగు ఆకేరు వాగు వట్టి వాగులపై లిఫ్టులు ఏర్పాటు చేసి పైపులైన్ల ద్వారా చెరువులు కుంటలను నింపాలని కోరారు. కొత్తగూడ, గంగారం మండలాల మధ్య ఉన్న పంది పంపుల వాగుపై మినీ రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని అన్నారు. తద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు మండల కేంద్రంలో రెండు రోజుల శిక్షణ క్లాసులకు కేసముద్రం కొత్తగూడ, గూడూరు మండలాల నుండి పార్టీ సభ్యులు 50 మంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, గూడూరు మండల పార్టీ కార్యదర్శి బందెల వీర స్వామి, కేసముద్రం మండల కార్యదర్శి ఎస్కే సలీం, కొత్తగూడ మండల కార్యదర్శి ఎడ్లపల్లి రమేష్, జిల్లా నాయకులు మారం నరసింహారెడ్డి, కటకంబుచ్చిరామయ్య, ఈసం రామయ్య గుండ గాని సత్తయ్య వేల్పుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన గృహ ప్రవేశం

హాజరైన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ- మరిపెడ



మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లారిగూడెం గ్రామంలో ఆదివారం క్లాస్ 1 కాంట్రాక్టర్ బీఆర్ఎస్ జిల్లా నాయకులు రామ్మడుగు అచ్యుతరావు నూతన గృహ ప్రవేశం ఘనంగా జరిగింది. డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. రెడ్యానాయక్ వెంట మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, దామోదర్ రెడ్డి , మాజీ కోఆప్షన్ సభ్యులు అయబ్ పాష, బీఆర్ఎస్ నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

యూపీఎస్ పేరుతో మరో కొత్త నాటకం

ఓపీఎస్ సాధనే మా లక్ష్యం

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు

నవతెలంగాణ-జనగామ



కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయమని అనేక సంవత్సరాలుగా డిమాం డ్ చేస్తుంటే యూపీఎస్‌ను అమలు చేస్తామని మరో కొత్త నాటకానికి కేంద్ర ప్రభుత్వం తెరలేపిందని టీఎస్ యుటీఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు విమర్శించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో చంద్రశేఖర్ రావు పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరచిన సోషలిస్టు విధానం, కార్మికవర్గ పోరాటాల ఫలితంగా భారత ప్రభుత్వం అనుసరించిన సంక్షేమరాజ్య భావనలో భాగంగా ఉద్యోగులకు ఉద్యోగభద్రత, పెన్షన్, గ్రాట్యుటీ మొదలైన సౌకర్యాలు ప్రభుత్వాలు కల్పించాల్సి వచ్చిందన్నారు. 1990 నుండి అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాల పుణ్యాన ఆ విధానాల నుండి వైదొలగిన కారణంగా నేడు కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ నియామకాల లాంటివి అమలౌతున్నాయని చెప్పారు. ఇందులో భాగంగా 2004లో వాజపాయి నేతృత్వంలోని ఎన్‌డి ఏ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్‌పిఎస్ ను ప్రవేశపెట్టిందన్నారు. 2004 సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ అధికారం కోల్పోయి, ఏర్పడిన యూపీఏ-1 ప్రభుత్వం వామపక్షాల మద్దతు కారణంగా సీపీఎస్‌కు చట్టబద్ధత కల్పించలేక పోయిందన్నారు. 2009లో ఏర్పడ్డ యూపీఏ-2ప్రభుత్వం 2013లో బీజేపీ మద్దతుతో పి ఎఫ్ఆర్‌డి ఏచట్టాన్ని ఆమోదించింది అన్నారు. నేడు ఉద్యోగ, కార్మిక పోరాటాలకు వెరచి కాంగ్రెస్, డీఎంకేలాంటి పార్టీలు సీపీఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్ ను తీసుకు రావాలని ప్రయత్నిస్తున్నాయన్నారు. కానీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, మోడీ ప్రభుత్వం మోకాలడ్డుతోందని చెప్పారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపి ఎస్ పునరుద్ధరణ చేసే వరకు పోరాటాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. యూపీఎస్ రద్దు కోసం ఉద్యమించాలని కోరారు. ఈ సమావేశంలోజిల్లా కార్యదర్శులు కృష్ణ, వెంకట్, శ్రీహరి, యాదవరెడ్డి, మండల బాధ్యులు కృష్ణమూర్తి, కనకయ్య, శ్రీనివాస్, శ్రీధర్, నాగరాజు, ఉప్పలయ్య, ఆగయ్య, గోవర్ధన్‌రెడ్డి, నర్సింహులు తదితర పాల్గొన్నారు

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి నియోజకవర్గ నాయకుల ఘన స్వాగతం

నవతెలంగాణ-పాలకుర్తి



విదేశీ పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశంలో అడుగిడి ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్ విమానాశ్రయంలో దిగిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త హనుమాండ్ల తిరుపతిరెడ్డితో పాటు కొడకండ్ల, తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, జాటోతు హమ్యా నాయక్ లు పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా, నియోజకవర్గంలోని యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. విదేశీ పర్యటనను ముగించుకుని స్వదేశానికి చేరుకోవడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ధరావత్ సురేష్ నాయక్, నల్ల శ్రీరాములు, సుంచు సంతోష్, ఈదులకంటి రవీందర్ రెడ్డి, రాజశేఖర్, నియోజకవర్గ నాయకులు విజయపాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధారావత్ రాజేష్ నాయక్, ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్ మాజీ ఎంపీపీలు కారుబోతుల శ్రీనివాస్ గౌడ్, గడ్డం యాకసోమయ్య, నాయకులు హరికృష్ణ, మేడారపు సుధాకర్, చిలువేరు కృష్ణమూర్తి, సోమన్న తదితరులు పాల్గొని ఘన స్వాగతం పలికారు.



గ్రామపంచాయతీకి విద్యుత్ బల్బులు అందజేత

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కొన్నే గ్రామంలో శ్రావణమాసం పురస్కరించుకుని గ్రామంలో విద్యుత్ బల్బులు లేక అంధకారంలో ఉంది. విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్‌గౌడ్ తన సొంత డబ్బులతో గ్రామపంచాయతీకి విద్యుత్ బల్బులను ఆదివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోనీ గ్రామపంచాయతీ సిబ్బందితో విద్యుత్ బల్బులు వేయించి గ్రామానికి వెలుగులు నింపారు. దీంతో శివకుమార్ గౌడ్‌ను గ్రామస్తులందరూ అభినందించారు. అలాగే గ్రామంలో ప్రభుత్వం తరఫున జరగాల్సిన అభివృద్ధి పనులలో ఇది ఒక భాగమేనని, దానికి ప్రభుత్వం ప్రతి గ్రామానికి అందించాల్సిన నిధులను వెంటనే అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు అంటున్నారు. గ్రామానికి సేవ చేయాలనే తపన ఉన్న ప్రతి వ్యక్తిని గ్రామ సేవకుడిగా వినియోగించుకోవాలని ప్రజలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలికట్టె శ్రీనివాస్, కందుకూరి నవీన్ గౌడ్ పిట్టల బాలరాజ్, సంతోష్ రెడ్డి, చెవిటి రామయ్య, సిబ్బంది శ్రీనివాస్ సిద్దులు, దాసు పాల్గొన్నారు.

10మంది పేకాట రాయుళ్లు అరెస్ట్



నవతెలంగాణ-కొడకండ్ల

కొడకండ్ల మండలంలోని రామన్నగూడెం గ్రామంలో 10మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు దేవరుప్పుల ఎస్సై సృజన్ కొడకండ్ల ఏఎస్ఐ రమేష్ ఆదివారం తెలిపారు. కున్సోత్ కిషన్, భాషాపాక నరసింహ ఎరుకల శ్రీనివాస్, చెవిటి జాషువా, మద్దూరి రమేష్, మేకల రవి యాట వెంకన్న, పిట్టల శ్రీను, నారగోని సోమయ్య, గుగులోత్ కిషన్‌ను అరెస్టు చేయడంతో పాటు వారి నుండి రూ.26,760 స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు.

జన వికాస సేవలను వినియోగించుకోవాలి : రమ

నవతెలంగాణ-పెద్దవంగర

జన వికాస సంస్థ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తొర్రూరు సెంటర్ మేనేజర్ వై. రమ, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు అన్నారు. మండలంలోని చిట్యాల గ్రామంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. జన వికాస ఆధ్వర్యంలో, మెడికేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ తొర్రూరు సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించింది. వైద్యాధికారి కోట నరేష్ వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందని, ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని, తద్వారా సకాలంలో మెరుగైన చికిత్స పొందవచ్చన్నారు. కార్యక్రమంలో మెడికేర్ సిబ్బంది కిరణ్, రాధాకష్ణ, సందీప్, చరణ్, యాకన్న, జన వికాస సంస్థ కోఆర్డినేటర్ లు జె. శైలజ, సరిత, కారోబార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ప్రెస్ క్లబ్ పాలకుర్తి అధ్యక్షునిగా దేవోజి

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ పాలకుర్తి అధ్యక్షునిగా గుగులోతు దేవోజిని(నవతెలంగాణ), ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పాలకుర్తిలో జరిగిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ప్రెస్ క్లబ్ పాలకుర్తి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ పాలకుర్తి గౌరవ అధ్యక్షులుగా చిట్యాల యాకయ్య (ఆంధ్రజ్యోతి), ఉపాధ్యక్షులుగా చిదురాల ఎల్లయ్య (మన ప్రగతి), కొండపర్తి విష్ణుమూర్తి (సాక్షి టీవీ), వర్ధమాన శ్రీనివాస్ (టీవీ 5), ప్రధాన కార్య దర్శిగా ఎండి యాకూబ్‌పాషా(ఏబీఎన్ ఆంధ్రజ్యోతి), సహాయ కార్యదర్శులుగా సలేంద్ర సోమన్న (జనం సాక్షి), బొమ్మగాని ప్రదీప్ గౌడ్ (టీ న్యూస్), కత్తుల యాకయ్య(ప్రజాపక్షం), కోశాధికారిగా జిలకర తిరుమల్(వెలుగు), గౌరవ సలహాదారులుగా బాలగాని రమేష్‌గౌడ్(ప్రజాతంత్ర), రాపోలు రాంబాబు (హెచ్ఎంటీవీ), గుడికందుల నరేష్(బిఆర్‌కె న్యూస్), గజ్జి రాజు(మహా న్యూస్), మామిండ్ల సోమయ్య (ప్రజా జ్యోతి), దాసరి యాకయ్య(సాక్షి), ఎడవెల్లి సోము (వు దయం)తోపాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్ను కున్నామని ప్రెస్ క్లబ్ పాలకుర్తి అధ్యక్షు డు గుగులోతు దేవోజి తెలిపారు. ప్రెస్ క్లబ్ పాలకుర్తి ఎన్నికకు సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షునిగా వెంకటాచారి, కోశాధికారిగా యుగంధర్

నవతెలంగాణ-పాలకుర్తి



టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షునిగా పాలకుర్తి పంచాయతీ కార్యదర్శి కపిలవాయి వెంకట చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జనగామ టీఎన్జీవో భవన్లో జరిగిన జిల్లా పంచాయతీ కార్యదర్శిల సమావేశంలో జిల్లా కోశాధికారిగా మండలంలోని బమ్మెర పంచాయతీ కార్యదర్శి మట్టేపల్లి యుగంధర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఈసీ సభ్యులుగా పెద్దతండ (బి) పంచాయతీ కార్యదర్శి మంగళంపల్లి శ్రీకాంత్, తీగారం పంచాయతీ కార్యదర్శి మహేందర్ లను ఎన్నుకున్నారని జిల్లా కోశాధికారి యుగంధర్ తెలిపారు. మా నియామకానికి సహకరించిన టీఎన్జీవోస్ పంచాయతీ కార్యదర్శి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



శుభాకాంక్షలు : ఎమ్మెల్యే కనకయ్య

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు బానోత్ రవీందర్ నాయక్ - బాల్యాతండా మాజీ ఉప సర్పంచ్ బానోత్ జ్యోతి గృహప్రవేశ వేడుకలో ఆదివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తగిర సత్తిరెడ్డి, గట్ల గణేష్, వీరబోయిన సంపత్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ రాము నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శ

నవతెలంగాణ-గార్ల

మండలల కేంద్రంలోని పుట్టకోట బజారుకు చెందిన పందుల సీతమ్మ, మండలం లోని మర్రిగూడెంకు చెందిన జాటోత్ కృష్ణ అనారోగ్యంతో ఇటీవల మరణించారు. ఆదివారం నిర్వహించిన దశదిన కర్మలకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మాజీ జడ్పిటిసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, నాయకులు బి. నాగేశ్వరరావు,కె. శ్రీనివాస్, చిలక బాబు, యం. రాము గౌడ్, పి కుటుంబ రావు, వెంకయ్య, కె. కుమార్ గౌడ్, మల్లిబాబు, బి హరి, బి రామ్ సింగ్, పి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఏవో రవీందర్‌రెడ్డికి సన్మానం

ఫెస్టిసైడ్ ఫర్టిలైజర్ సంఘం

మండల అధ్యక్షుడు వేముల బాబ్జి



నవతెలంగాణ-నెల్లికుదురు

ఇటీవల మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి బదిలీ అయ్యారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులు ప్రజా పతినిధులు ఫర్టిలైజర్ పెస్టిసైడ్ షాపుల సభ్యులతో కలిసి ఆయనను పీఏసీఎస్ చైర్మన్ గుండా వెంకన్న, కొనుగోటి దేవేందర్ రావు మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెనుమాండ్ల గుట్టయ్య, నెల్లికుదురు మండల ఫర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ సంఘం మండల సంఘం అధ్యక్షుడు వేముల బాబ్జి, ప్రధాన కార్యదర్శి గోపగాని యాకన్న సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల రైతులకు రవీందర్‌రెడ్డి విశేష సేవలు అందించారని కొనియాడారు. ఎరువులు, విత్తనాల కొరత లేకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించారని గుర్తు చేశారు. లబ్ధిదారులందరికి రైతుబంధు, రుణమాఫీ అందించడంలో కృషి చేశారని అన్నారు.అనంతరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. మండల రైతులు, ప్రజాప్రతినిధులు ఎరువుల షాపుల డీలర్లు అందించిన సహకారంతోనే విశేష సేవలు అందించానన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు లక్ష్మారెడ్డి, బాలాజీ నాగరాజు, జిలకర యాలాద్రి, ఉప్పలయ్య, ఏఈఓ ప్రవీణ్, చందన రైతులు నేతాజీ, గోపాల్ రెడ్డి, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

రవీందర్‌రెడ్డి సేవలు మరువలేం : బాబ్జి

12 సంవత్సరాలుగా తమకు సేవలందించి నేడు బదిలీపై వెళ్తున్న రవీందర్ రెడ్డికి రుణపడి ఉంటామని, ఆయన సేవలు మరువలేమని డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు బాబ్జి అన్నారు. డీలర్లకు నిత్యం అవగాహన కల్పిస్తూ ఎలాంటి సమస్య లేకుండా సేవలందించారని కొనియాడారు. ఆయన బదీల పట్ల విచారం వ్యక్తం చేస్తూ స్టేజి పై కంటతడి పెట్టారు. అనంతరం రవీందర్‌రెడ్డిని సత్కరించారు.

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

వీడీసీ చైర్మన్ జెట్టి ఆజాద్ చంద్రశేఖర్



నవతెలంగాణ- దంతాలపల్లి

మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామాన్ని సంపూర్ణ డిజిటల్ విలేజ్‌గా మార్చు కోసం స్వచ్ఛంద సంస్థ (విలేజ్ డెవలప్మెంట్ కమిటీ) ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వీడీసీ చైర్మన్ జెట్టి ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. ప్రభుత్వ సేవలు అందించడంలో సహకరించిన రెవెన్యూ అధికారులను వీడిసి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వీడీసీ చైర్మెన్, హైకోర్టు న్యాయవాది జెట్టి ఆజాద్ చంద్రశేఖర్ మాట్లాడుతూ... గ్రామంలో ఏకీకృత ఇంటి నెంబర్ చిరునామా, సవరణ కార్యక్రమాన్ని చేపట్టి అన్ని గుర్తింపు కార్డులను ఒకే విధంగా ఉండేలా వీడీసీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో నూరు శాతం ఓటర్ గుర్తింపు కార్డుల సవరణ అయ్యేంతవరకు కార్యక్రమాన్ని కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్ధార్ శ్రీలత, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ నజీమోద్దీన్, ఉమ్మగాని శ్రీనివాస్, మిడతపల్లి సురేందర్, ఆలేటి రవి, వెంకన్న, నరేష్, లింగరాజు, వీరాచారి, నాగన్న, యాకయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని కరుణ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం మాదిరిపు గ్రామం లోని మిషన్ హైస్కూల్‌కు చెందిన 1999-2000 టెన్త్ బ్యాచ్ విద్యా ర్థులు సమ్మేళనమై 24 ఏండ్ల నాటి తీపి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగ క్షేమాలను తెలసుకున్నారు. హాజరైన నాటి గురువులకు మెమోంటోలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ సమాజంలో మంచిపేరు సాధించి పిల్లల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో నాటి గురువులు ప్రేమలత, ఉష, కనికర దాసు, క్రిస్టఫర్, క్రిష్ లేటు, పూర్వ విద్యార్థులు బుచ్చిరెడ్డి, కర్నాకర్ రెడ్డి, బొమ్మ వెంకన్న, గండమల్ల అశోక్, మద్దెల రమేష్, బి అశోక్, భగవాన్, రామన్న, కృష్ణ, జి రాణి, విజయశాంతి, కళ్యాణి, రెహనా, రాజ్యలక్ష్మి రాధిక, పుష్ప, సౌజన్య, లావణ్య, వసంత, సునీత, ప్రభ ఉన్నారు.

బీసీలకు చట్ట సభల్లో రిజర్వ్‌డ్ స్థానాలు కల్పించాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు



నవతెలంగాణ-మహబూబాబాద్

బీసీలకు చట్టసభల్లో రిజర్వ్‌డ్ ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా నిర్వహించిన బిందేశ్వరి ప్రసాద్ బీపీ మండల్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీ రిజర్వే షన్లకు ఆద్యుడైన బీపీ మండల్ ఆయన లక్ష్య సాధనలో ముఖ్యమంత్రి పదవిని సైతం త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. పార్లమెంటు సభ్యునిగా, బీసీ కమిషన్ సభ్యునిగా కొనసాగిన బీపీ మండల్ ఆయన జీవితమంతా వెనుకబడిన వర్గాలకోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని ప్రశంసించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలిచిన బీసీలకు అన్ని రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని విచారం వ్యక్తంచేశారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం అన్ని పార్టీలు సీట్లను కేటాయించాలన్నారు. బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా ప్రభుత్వాలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గంగాధరి బాలరాజు, గందసిరి వేణు, దూదిమెట్ల మోహన్ రావు, తాళ్లపల్లి కమలాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

నవతెలంగాణ-పెద్దవంగర



కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన అనపురం (68) సోమయ్య ఇటీవల మృతి చెందాడు. ఆదివారం నిర్వహించిన దశదిన కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొని సోమయ్య కు నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, మండల పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీసు హరికష్ణ, ఓరిగంటి సతీష్, సీనియర్ నాయకులు సంకెపల్లి రవీందర్ రెడ్డి, అనపురం చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

ఆర్యవైశ్యులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



ఆర్యవైశ్యుల అభివృద్ధికి అన్ని విధాల ఆదుకుంటామని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. ఆర్యవైశ్య సంఘాలు, వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో ఆదివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో ఏర్పాటుచేసిన శ్రావణమాస వనభోజనాల కార్యక్రమానికి, తొర్రూర్ పట్టణ అధ్యక్షుడు బిజ్జాల అనిల్ కుమార్ అధ్యక్షత వహించగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో సేవా కార్యక్రమాలు చేపట్టడంలో ఆర్యవైశ్యులు ముందు ఉంటారని కొనియాడారు. సంఘాలు ఏర్పాటు చేసుకొని సేవ చేయడం అభినందనీయం అన్నారు. ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గతంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.30లక్షలు మంజూరు అయ్యాయని, మరిన్ని నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఆర్యవైశ్యులు ఒకే చోట చేరి వనభోజనాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వందేటి అశోక్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొద్దుటూరు గౌరీశంకర్, వజినపల్లి అనిల్‌కుమార్, మచ్చ సోమయ్య, సోమరామ్మూర్తి, వల్ల మధు, సత్యనారాయణ, గార్లపాటి శ్రీనివాస్, గంప సాంబమూర్తి బిజ్జలా అనిల్ కుమార్, చోడవరపు రాము, రాంబాబు, రవి, తొర్రూర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు యశస్వినిరెడ్డికి ఘన స్వాగతం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



విదేశీ పర్యటన ముగించుకొని ఆదివారం స్వదేశానికి వచ్చిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డిని స్థా నిక నాయకులు ఘన స్వాగతం పలికారు ఆదివారం హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లోస్వాగతం పలికారు. అనుమాండ్ల తిరుపతిరెడ్డి, పీఏసీ ఎస్ఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాద రావు, మండల అధ్యక్షులు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమరాజశేఖర్, పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ లింగాల వెంకటనారాయణగౌడ్, యూత్ అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-పెద్దవంగర

పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మా మిడాల యశస్వినిరెడ్డి, తన భర్త రాజా రామ్మోహన్‌రెడ్డితో కలిసి అమెరికా పర్యటన ముగించుకుని ఆదివారం హైద రాబాద్‌కు చేరుకోగా స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఇంచార్జి విజయ్ పాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి, దేవేందర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ సీతారాం నాయక్, గోపాల్ నాయక్, యూత్ మండల అధ్యక్షుడు హరికృష్ణగౌడ్, మహేష్, తదితరులు ఉన్నారు.

సెప్టెంబర్ 9న ఆశావర్కర్ల సమస్యల పరిష్కారానికి ధర్నా

- **ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి**



నవతెలంగాణ-మహబూబాబాద్

20 సంవత్సరాలుగా నేషనల్ హెల్త్ మిషన్ స్కీమ్ కింద పని చేస్తున్న ఆశా వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్-9న మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయం ముందు ధర్నా చేపడతున్నామని, జయప్రదం చేయాలని ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి పిలుపునిచ్చారు. ఆదివారం ఆశా వర్కర్లకు సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఒక్క రోజు రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించారు. 'ఆశా వర్కర్ల సమస్యలు- ప్రభుత్వ విధానాలు- పరిష్కార మార్గాలు' అనే అంశంపై యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి, 'భారత కార్మికోద్యమం-సీఐటీయూ విశిష్టత' అనే అంశంపై సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ బోధించారు. మాతా -శిశు మరణాల రేటు తగ్గించడంలో, ప్రభుత్వ పథకాలను ప్రజల చెంతకు చేరవేయడంలో ఆశావర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, కానీ వారి సమస్యలను పరిష్క రించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని, నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే వెనక్కి తీసు కోవాలని, పోరాడి సాధించుకున్న పాత కార్మిక చట్టాలను కాపాడాలని కోరారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, రిటైర్మెంట్ కార్మికులందరికీ రూ.10వేలు పింఛన్, ఈఎస్ఐ, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి ఫిక్స్‌డ్ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్‌గా జిల్లా అధ్యక్షురాలు మంకిడి రమణ వ్యవహరించారు. జిల్లా కార్యదర్శి వడ్లకొండ ఉపేంద్ర, నాయకులు రమాదేవి, స్వరూప, నీలిమా, కౌసల్య, జ్యోతి, విజయ సిఐటియు పట్టణ కన్వీనర్ కె నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

6 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

- **వ్యాన్, ఆటో, 2మోటార్ సైకిల్స్ సీజ్**



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని చిల్లకండి తండా, దుబ్బగూడెం ప్రాంతాల్లో నల్లబెల్లం విక్రయిస్తుండగా ఎక్సైజ్‌శాఖ అధికారులు ఆదివారం ఉదయం పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ బిక్షపతి తెలిపారు. గూడూరు ఎక్సైజ్ శాఖ కార్యాలయం పరిధి దుబ్బగూడెం, చిల్లగండితండాల్లో నల్లబెల్లం లోడు వచ్చిందన్న సమాచారం మేరకు అప్రమత్తమైన ఎక్సైజ్ శాఖ చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్నారు. మొదట దుబ్బగూడెంలో విక్రయిస్తుండగా పట్టుకున్నారు. అనంతరం చిల్లగండితండాలో దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు ప్రాంతం నుండి వ్యాన్‌లో నల్లబెల్లం తీసుకొచ్చి వాహనాలలో వివిధ గ్రామాలకు సరఫరా చేస్తున్నట్లు నిర్ధారించారు. ఈ దాడుల్లో 6 క్వింటాళ్ల నల్ల బెల్లంతోపాటు 200 కిలోల పటిక, 60 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నారు ఐచర్ వ్యాను, రెండు మోటర్ సైకిల్స్, ఒక పైగో హ్యాపీ ఆటోను సీజ్ చేసినట్టు తెలిపారు. ఈ దాడుల్లో పట్టుబడిన వారు భూక్య భావ్‌సింగ్(కొమ్ముగూడెం) బానోత్ దేవ్‌సింగ్(లైన్‌తండ), అజ్మీర చిన్న (దుబ్బగూడెం), లావుడ్య బాలు(లక్ష్మణ్‌తండ), మీసాల వెంకట రమణ(కడప), డెరంగుల శివకుమార్(కడప) అజ్మీరా సూర్య(లైన్‌తండ), గుగులోత్ జ్యోతి(చిల్లగండితండా)కు చెందిన వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్స్ సుధాకర్, నరేష్, వెంకన్న, బాలకష్ణ, దేవేందర్, యుగేందర్,గద్దర్, సాయి రామ్, మనోజ్, మల్లికార్జున్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

264 కుటుంబాలకు వైద్య పరీక్షలు : వైద్యాధికారి జ్వలిత

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు మున్సిపాలిటీ పరిధి బీరప్పనగర్‌లో ఆదివారం వైద్య ఆరోగ్య శిబిరం డాక్టర్ జ్వలిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వలిత మాట్లాడుతూ 264 కుటుంబాలకు రాపిడ్ ఫీవర్ సర్వే చేశామని, 1103 మందికి పరీక్షలు నిర్వహించామని, అందులో 30 మందికి జ్వరం ఉన్నట్లు గుర్తించి పరీక్షలు చేసినట్టు తెలిపారు. అందులో ఎవరికి డెంగ్యూ పాజిటివ్ ఉన్నట్టు నిర్ధారణ జరగలేదని, ఈ విధంగానే అన్ని వార్డుల్లో సర్వే నిర్వహించినట్లు తెలిపారు. 30 మంది దగ్గుతో బాధపడుతున్నారని, వారందరికీ ప్రత్యేకంగా మందులు అందజేశామన్నారు. అనంతరం డెంగ్యూ కారణాలు, నివారణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజకుమారు, సాయి, జయమని, సూపర్వైజర్ అనురాధ, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

ధ్వజస్తంభం పునర్ ప్రతిష్టకు సహకరించాలి : ఎన్ఆర్ఐ ప్రమీలారెడ్డి

నవతెలంగాణ-గార్ల



మండలంలోని మర్రిగూడెం సమీపంలో ఉన్న శ్రీ వేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభం పునర్‌ప్రతిష్టకు సహకరించాలని దేవాలయం పునర్ నిర్మాణం దాత, ఎన్ఆర్ఐ పులి ప్రమీలరెడ్డి కోరారు. స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రమీలారెడ్డి మాట్లాడారు. కరోనా కాలంలో అనారోగ్యానికి గురైన ఎన్ఆర్ఐ, మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన దంపతులు డాక్టర్ పులి గోపాల రెడ్డి- ప్రమీలరెడ్డి దంపతులు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం పునర్ నిర్మాణానికి గతంలో రూ.కోటి 5లక్షలు విరాళం ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం దేవాలయంలో ధ్వజస్తంభం పనర్ ప్రతిష్టకు మరో రూ. 10లక్షలు విరాళంగా ఇచ్చామని తెలిపారు. ధ్వజస్తంభం పునర్‌ప్రతిష్ఠ నిర్మాణానికి ఆలయ అర్చకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని అన్నారు. దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తూ వ్యయా,ప్రయాసలతో సుదూర ప్రాంతం నుండి కార్యక్రమానికి హజరు కాగా స్థానిక ప్రజలు సహకరించకపోవడంతో కార్యక్రమం వాయిదా పడటం పట్ల నిరాశచెందారు. రాజకీయ పార్టీలకతీతంగా కార్యక్రమం నిర్వహించడానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-చిన్నగూడూరు

చిన్నగూడూరు మండల కేంద్రంలో తుమ్మిడి చెరువులో ప్రమాదవశాత్తు పడి మత్స్య కార్మికుడు మృతిచెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై ఝాన్సీ తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి చేపల కోసం చెరువుకు వెళ్లిన గంగరబోయిన యాకయ్య(65) చేపల వల కాళ్లకు చుట్టుకుని మరణించాడు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మానుకోట ఏరియా ఆస్పత్రికి తరలించి నట్లు ఎస్సై తెలిపారు.

తొర్రూరు ఎస్బీఐ శాఖలో షార్ట్ సర్క్యూట్

- **మంటల్లో దగ్ధమైన కంప్యూటర్లు, ఫైల్లు**



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో ఆదివారం మంటలు చెలరేగిన ఘటన చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం... స్థానిక ఎస్బీఐ బ్యాంకు నుండి పొగలు రావడం చూసిన ప్రజలు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బ్యాంకు సిబ్బందికి ఫోన్ చేయగా వారు వచ్చి తాళం తీయడంతో షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. స్థానికంగా అగ్నిమాపక కేంద్రం లేకపోవడంతో వర్ధన్నపేట నుండి అగ్నిమాపక ఇంజన్ వచ్చేసరికి స్థానిక ఎస్సై జి ఉపేందర్, పోలీసులను, ప్రజలను అప్రమత్తం చేసి వారి సహకారంతో మంటలను ఆర్పి వేశారు. ఈ ఘటనలో నాలుగు కంప్యూటర్లు, కొన్ని ఫైల్స్, ఫర్నిచర్ కాలిపోయినట్లు సమాచారం. ఘటన జరిగిన రోజు ఆదివారం కావడంతో సిబ్బంది ఎవరు లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదు.

వాహనం ఢీకొట్టి వ్యక్తి మృతి

నవతెలంగాణ-బయ్యారం

దామెర గ్రామ శివారులోని జాతీయ రహదారి పై శనివారం రాత్రి ఓ వ్యక్తిని వాహనం ఢీకొనగా తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు చామన చాయ రంగులో ఉన్నాడని దామెర పోలీసులు తెలిపారు. చుట్టు పక్కల వారిని సంప్రదించగా అతడు మహబూబాబాద్ జిల్లా బయ్యారం ప్రాంతానికి చెందిన వాడని తెలియడంతో ఆదివారం మృతుడి ఆచూకీ కోసం మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మృతుడి ఆచూకీ తెలియాల్సి ఉంది.

లాయర్ గిరి కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-గార్ల

గార్ల మండల కేంద్రం లోని జీవంచిపల్లి గ్రామానికి చెందిన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్(లాయర్) యాదగిరి(అలియాస్ గిరి) ఆకస్మికంగా మృతిచెందాడు. ఆదివారం గిరి కుటుంబ సభ్యులకు ఇల్లందు బార్ కౌన్సిల్ లాయర్స్ కమిటీ అధ్వర్యంలో రూ.30వేల ఆర్థికసాయంతోపాటు బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి, కార్తిక్, రవి నాయక్, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

- **మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీ అంజయ్య, శ్రీనివాస్**

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీ తూర్పాటి చిన్న అంజయ్య, మంగళపెల్లి శ్రీనివాస్ అన్నారు. వెల్లికట్టే గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి చనిపోయిన బీఆర్ఎస్‌కార్యకర్త బంధు మహేందర్ కుటుంబానికి బీఆర్ఎస్ ప్రమాద బీమా రూ.2లక్షల చెక్కును ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షులు దేవేందర్‌రావు, బత్తుల యాకయ్య, సీనియర్ నాయకులు పోసాని రాములు, సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్రం రాజు, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
వరంగల్-ములుగు
సోమవారం ఆగస్టు 26, 2024 www.navatelangana.com

లక్నవరంలో శాశ్వత అతిపెద్ద త్రివర్ణ పతాకం ఎగురవేయాలి

టూరిజం కార్పొరేషన్ ప్రచారకర్త రామన్న

నవతెలంగాణ-గోవిందరావుపేట

లక్నవరం సరస్సు దీవుల్లో శాశ్వత అతి పెద్ద త్రివర్ణ పతాకం ఎగర వేయాలనీ టూరిజం కార్పొరేషన్ ప్రచారకర్త పులియాల రామన్న అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆదివారం రామన్న మాట్లాడుతూ ములుగు జిల్లాలోని గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ సమీపాన గల కాకతీయులు నిర్మించిన లక్నవరం సరస్సులో గల రెండు దీవులలో టూరిజం శాఖ వారు కాటేజీలు నిర్మించి పర్యాటకులకు అందుబాటులో తీసుకువచ్చారన్నారు. మొదటి దీవిని కలుపుతూ జంటవంతెనలు నిర్మించారనీ, జంట వంతెనల అందం మాటల్లో చెప్పలేమనీ చాలామంది రాష్ట్ర, దేశ, విదేశీ పర్యాటకులు కూడా వచ్చి లక్నవరం అందాలు చూసి ముగ్ధులవుతుందారన్నారు. అయితే మన దేశ ఖ్యాతిని సరస్సు అందాన్ని మరింత పెంచాలంటే లక్నవరం ఐలాండ్లో, హుస్సేన్ సాగర్ తరహాలో అతిపెద్ద జాతీయ జెండాను ఏర్పాటు చేస్తే పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకోవడంతో పాటు దేశ ఖ్యాతిని గౌరవించే వారవుతామని అన్నారు. సరస్సు గట్టుపై నుండి మొదటి ఐలాండ్కు రూప్ వే కన్వేయర్ ఏర్పాటు చేస్తే పర్యాటకులకు మరింత ఆనందాన్ని ఇచ్చిన వారవుతామని రామన్న తెలిపారు. జిల్లా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జాతీయ జెండాను ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు.



గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్.

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ జిల్లా పర్యటనలో భాగంగా రామప్ప సరస్సు, హరిత కాటేజ్ లను సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గదులను శుభ్రం చేయాలని, శానిటేషన్ చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఎటువంటి లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా చేయా లని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ సిఈ విజయ భాస్కర్, జెడ్పీ సిఈఓ సంపత్ రావు, డిఎం అండ్ హెచ్ అప్పయ్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

రౌడీ షీటర్లు ప్రవర్తనతో మెలగాలని ఎస్సై గోదరి రాజకుమార్ అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. గతంలో తెలిసో తెలియకో తప్పులు చేసి రౌడీషీటర్లుగా ఉన్నారని, ఇక నుండి అయిన సత్ప్రవర్తనతో మెలిగి ప్రజలతో మంచిగా ఉండాలని హితవు పలికారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ విఠల్ ఉన్నారు.

మృతదేహాలను తరలించడానికి ఉచిత అంబులెన్సులు

జిల్లా ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ చంద్రశేఖర్

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటిడిఏ)

ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంజీఎం, ఇతర ఆస్పత్రులనుంచి పేద వారు మరణిస్తే వారిమత దేహాలను తరలించడానికి జీవీకే ఈఎం ఆర్ఐ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా అంబులెన్సులను ఏర్పాటు చేస్తున్నట్లు జీవీకే జిల్లా ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ చంద్రశేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంజీఎం, ములుగు, ఏటూరునాగారం, భూపాలపల్లి, మహబూబాబాద్, జనగాం, హనుమకొండ ప్రాంతాల వారిగా మత దేహాలను తరలించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. ఈ అంబులెన్సులు పేదవారికి, మధ్య తరగతి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మృత దేహాలను తీసుకెళ్లడానికి 9121108726, 9492743413, 9154269788 సంప్రదించాలని, లేదా 108, 102లకు కాల్ చేసి కూడా సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు.

అన్నారం ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దాడి

నవతెలంగాణ-పర్వతగిరి



రిక్వెస్ట్ స్టాపులో బస్సు ఆపనందుకు ఓ ఆర్టీసీ డ్రైవర్‌పై ప్రయాణికురాలు, ఆమె కుటుంబ సభ్యులు చేయి చేసుకున్న సంఘటన పర్వతగిరి మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు ప్రయాణికులు తెలిపిన కథనం ప్రకారం... వరంగల్ నుంచి వయా గవిచర్ల మీదుగా అన్నారం వెళ్లే హెయిర్ బస్‌లో పర్వతగిరికి చెందిన ఓ మహిళా ప్రయాణికురాలు బస్సు ఎక్కింది. పర్వతగిరి అల్లూరి సీతారామరాజు విగ్రహం దగ్గర డ్రైవరు బస్సు ఆపిన సమయంలో ప్రయాణికులు అంతా అక్కడ దిగగా ... ఈమె మాత్రం దిగకుండా కొద్ది దూరంలో ఉన్న హాస్పిటల్ దగ్గర బస్సును ఆపమని చెప్పింది. డ్రైవర్ మహేష్ బస్సు అక్కడ ఎందుకు దిగలేదు అని బస్సు ఆపే ప్రయత్నం చేయగా... ఆమె ఇష్టం ఉన్నట్లు బూతులు తిట్టడంతో.. అదే క్రమంలో బస్సును నెక్స్ట్ స్టాప్ లో ఆపుతాను అక్కడే దిగాలి అని బస్సును కదిలించాడు. కల్లెడ లోని డిసిసిబి బ్యాంకు స్టాప్ వద్ద బస్సును ఆపాడు. ఇంతలోనే ఆమె డ్రైవర్ మహేష్ పై ఇష్టం ఉన్నట్టు తిట్టి చేతిలో ఉన్న కవర్లతో అతనిపై చేసుకుంది. బస్సును దిగకుండా అందులోనే ఉండి రాద్ధాంతం చేసింది. అంతేకాక అతని కొడుకుకు, భర్తకు ఫోన్లో సమాచారం అందించింది. ఈ లోపు అక్కడికి చేరుకున్న తండ్రి కొడుకులు ఇద్దరు సైతం డ్రైవర్‌పై బూతు మాటలు తిట్టి చేయి చేసుకున్నారు. డ్రైవర్ పై దాడి చేస్తున్న దశ్యాలను వీడియో తీస్తుండగా ఇష్టం ఉన్నట్లు అతన్ని తిట్టారు. ఇదంతా చూస్తున్న ప్రయాణికులు డ్రైవర్ తప్పేమీ లేదని చెప్తున్నా వారిని సైతం తిట్టారు. జరుగుతున్న తీరును చూసి డ్రైవర్ 100 కాల్ చేశాడు. బస్సులో ప్రయాణికులు ఇబ్బంది పడుతుండడంతో డ్రైవర్ బస్సును అన్నారం తీసుకెళ్లి రిటర్న్‌లో పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌కి వచ్చాడు. ఈ లోపు సదరు ప్రయాణికురాలు, ఆమె కొడుకును డ్రైవర్ కొట్టాడని పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చింది. పోలీసులు సైతం డ్రైవర్ దే తప్పంటూ అతని ఫోను తీసుకొని అందులోని వీడియోలను డిలీట్ చేశారు. పోలీసులు తనతో తెల్ల కాగితంపై సంతకం చేయించుకుని ఇక్కడి నుంచి వెళ్లిపో అని చెప్పారని డ్రైవర్ మహేష్ తెలిపారు. తమకు ఆర్టీసీ అధికారులు స్టాప్‌లో మాత్రమే బస్సు ఆపాలని సూచనలు చేశారని మహేష్ వివారం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎస్సై ప్రవీణ్ కుమార్‌ని వివరణ కోరగా .. మాకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని సమాధానం ఇచ్చాడు.

బీసీ రిజర్వేషన్ల బిక్ష బీపీ మండల్ దే

పాస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు

డాక్టర్ సంగని మల్లేశ్వర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



భారతదేశంలో ఓబీసీలకు రిజర్వేషన్ల లో జరుగుతున్న అన్యాయం కేవలం జనగణన చేయక పోవడమే ప్రధాన కారణమని పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగాని మల్లేశ్వర్ అభిప్రాయపడ్డారు. ఆదివారం కాకతీయ యూనివర్సిటీ, మహాత్మ జ్యోతిరావు పూలే ప్రాంగణంలో బీపీ మండల్ 106వ జయంతి సందర్భంగా పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఓబీసీలు విద్యా , ఉద్యోగ రంగాల్లో అనుభవిస్తున్న రిజర్వేషన్లు నాడు బీపీ మండల్ చైర్మన్‌గా ఉన్నప్పటివేనని కొనియాడారు. ఈ కార్య క్రమంలో పాస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, జిల్లా నాయకులు డాక్టర్ పెద్ద బోయిన వెంకటయ్య, డాక్టర్ వంగాల సుధాకర్, కంజర్ల నర్సింహరాములు, మోటే చిరంజీవి, డాక్టర్ శంకర్,ఈర్ల సురేందర్, నీలం ప్రనూప్ పాల్గొన్నారు.

వెనుకబడిన వర్గాల అస్తిత్వ ప్రతిరూపం మండల్

దేశంలో అత్యధిక జనాభా గల వెనుకబడిన వర్గాల అస్తిత్వ ప్రతిరూపమే బిందేశ్వర ప్రసాద్ మండల్ అని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు అభిప్రాయపడినారు. కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్ లో మండల్ 106వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు డాక్టర్ రమేష్ డాక్టర్ కుమారస్వామి కొమరయ్య చిన్నల యశ్వంత్ యాదవ్ వెణు చారి వినయ్ చారి రాజేష్ సదానందం లింగమూర్తి డేనియల్ శ్రవణ్ విజయ్ లతో పాటు కేయూ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంట్లో చోరీ..రూ.10 లక్షల నగదు..

పది తులాలా బంగారం అపహరణ

నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలోని ఒకరి అర్ధరాత్రి ఒకరి ఇంట్లో దొంగలు దూరి నగదు, విలువైన ఆభరణాలు అపహరించిన సంఘటన చోటుచేసుకుంది. వరంగల్ రోడ్డు పక్కన వివేకానంద కాలనీలో విడివిడుపు కమలాకర్ రావు అనే వ్యక్తి ఇంట్లో ఈ నెల 24న ఎవరి లేనిది చూసి అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు తాళాలు పగల గొట్టి దూరారు. ఇంట్లోని బీరువాలో రూ.10లక్షల నగదు, 10తులాల బంగారం, రెండు కిలోల వెండి ఆభరణాలు, వస్తువులు అపహరించారు. ఇదే రోజు ఇంటి యజమాని, కుటుంబ సభ్యులు హైదరాబాద్ కు వెళ్లి తిరిగి రాత్రి ఒంటిగంట సమయంలో చేరుకున్నారు. వచ్చే సరికి తలుపు తాళాలు పగలు కొట్టి ఉండడం చూసి భయాందోళనకు గురయ్యారు. గదులలో వస్తువులు చిందర వందరగా పడి, బీరువాలో నగదు, ఆభరణాలు కనిపించ లేదు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘ టనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ డి.రాంమూర్తి తెలిపారు. క్లూస్ టీమ్‌ల సహకారంతో కేసు పరిశోధన ప్రారంభించినట్లు చెప్పారు.



ఘనంగా దబ్బకట్ల నర్సింగరావు వర్ధంతి సభ

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో ఆదివారం కీర్తిశేషులు తుడుం దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షులు దబ్బకట్ల నర్సింగరావు వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ ములుగు జిల్లా సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్ నర్సింగరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బాదం ప్రవీణ్ మాట్లాడారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజల బిక్షపతి, ములుగు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కల నాగరాజు, ములుగు మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, యూత్ కాంగ్రెస్ నాయకులు బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బిపిఎం నాగేశ్వరరావుకు మాతృవియోగం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని లింగాల గ్రామ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్(బిపిఎం) ఊకె నాగేశ్వరరావు తల్లి ఊకె సమ్మక్క (100) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఆదివారం ఆమె సొంత నివాసంలో మృతి చెందారు. దీంతో లింగాల పరిసర గ్రామాల్లో శోకసముద్రంగా మారాయి. వారి కుటుంబం అభ్యుదయ లెఫ్ట్ భావాలు గల కుటుంబం. ఊకె సమ్మక్క మంచి పేరు ప్రతిష్టలు సంపాదించారు. ఆమె కు ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. సోమవారం ఆమె అంత్యక్రియలు జరగనున్నాయి. బంధు వులు, వివిధ పార్టీల నాయకులు, ఆదివాసి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మహిళలు పెద్ద ఎత్తున కదిలి వచ్చి, నివాళులర్పిస్తున్నారు. ఆమె కున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ స్మరించుకుంటున్నారు.

బహుజన వికాస్ వేదిక అవగాహన సదస్సు, జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ములుగు

నేటి సమాజంలో మహనీయుల ఆశయాలను కొనసాగిద్దామని బహుజన వికాస్ వేదిక చైర్మన్ ఈర్ల సాగర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవన్లో జరిగిన బహుజన వికాస్ వేదిక అవగాహన సదస్సు ఆదివారం గోల్కొండ బుచ్చన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమ అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగినది, నూతన జిల్లా కమిటీ అధ్యక్షులుగా మోతే రమేష్ ప్రధాన కార్యదర్శిగా రాగుల శంకర్ లను ఎన్నుకోన్నారు.